



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 03 ఆదివారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 319
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur



## 65 లక్షల ఓటర్ల పేర్లు తొలగింపు

ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం..

- ఓటర్ల వివరాల ఆడిట్ షాకింగ్
- దళితులు, ముస్లింలే ఎక్కువగా తొలగింపు
- ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు
- ప్రజాస్వామ్యంపై దాడి


3



## బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టి లండన్‌లో క్రికెట్ ఎంజాయ్ చేస్తున్న మాల్యా, లలిత్ మోదీ!

- లలిత్ మోదీ సోషల్ మీడియా హడావుడి
- ఫోటోలు, వీడియోలతో మీడియా దృష్టి ఆకర్షణ
- విదేశాల్లో వీరులుగా -దేశంలో నిందితులుగా కెగల్‌తో మిత్రబంధం

2





## ఒకే ఆధార్ నంబర్ ఇద్దరికి

- ఒక్క నెంబర్ ఇద్దరికి ఎలా?
- వరంగల్‌లో విచిత్ర ఘటన
- బాలురకు వచ్చిన ఇబ్బందులు
- బయోమెట్రిక్ ఆధారంగా నెంబర్ కేటాయింపు

2


## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా యోగి?



- బీజేపీకి ఆశాకిరణంగా కనిపిస్తున్న యోగి
- మోదీ ప్రధానిగా ఉన్నప్పుడే తెరపైకి యోగిపేరు
- ఆర్ఎస్ఎస్ వత్తిళ్ల మేరకే అధ్యక్షుడి ఎంపిక
- ప్రధాని మోదీ ఛాయిస్ యోగికేనని వినికిడి

## మంత్రి సురేఖకు బిగ్ షాక్

### క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశం 2



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**
మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21వ తేదీ లోపు నిందితురాలిపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కేటీఆర్ ఫిర్యాదు.. ఆరోపణల వివరాలు: ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారాలు, అంతేకాకుండా నటి సమంత విడాకుల వివాదం వంటి అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ తరపు

## ట్రంప్ బెదిరింపులు..
# షాకిచ్చిన ఇండియా

### ఎఫ్-35 డీల్‌కు బ్రేకులు..!

- ట్రంప్ దూకుడు - భారత్ మీద 25% సుంకాలు
- వాణిజ్య దాడులకు భారత్ ఘాటు కౌంటర్
- ఎఫ్-35 డీల్‌కి బ్రేక్ - భారత్ వెనకడుగు
- రష్యా వైపు అడుగులు - సు-57లపై ఆసక్తి
- అమెరికా అధికారులకు ఇప్పటికే సమాచారం
- బదులుగా 50o సుఖోయ్ సు-57 కొనుగోలు యోజన
- వాణిజ్య చర్చల మధ్య రక్షణ ఒప్పందాలపై వెనకడుగు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇండియా మీద 25 శాతం సుంకాలతో పాటుగా పెనాల్టీ విధిస్తూ కీలక ప్రకటన చేశారు. పైగా ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందని తెలిపారు. అక్కడితో ఆగకుండా భారత్-రష్యాల మైత్రిపై తన అక్కసు వెళ్లగక్కారు. ఈక్రమంలో అంతర్జాతీయ మీడియాలో వచ్చిన వార్త ఒకటి సంచలనంగా మారింది. ట్రంప్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న భారత్.. అమెరికాతో రక్షణ రంగ ఒప్పందాలపై ముందుకు వెళ్లాలని అనుకోవడం లేదని.. ముఖ్యంగా ఎఫ్ 35 యుద్ధ విమానాల కొనుగోలుకు బ్రేక్ వేసే ఆలోచనలో ఉందని ఇంటర్నేషన్ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అమెరికా ఎఫ్ 35లకు బదులుగా రష్యాకు చెందిన సుఖోయ్ సు-57 ఐదో జనరేషన్ జెట్స్ కొనుగోలు చేసేందుకు సిద్ధమైందని తెలుస్తోంది. భారత ప్రభుత్వం అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపే ప్రయత్నాల్లో ఉందని.. అగ్రరాజ్యం నుంచి కొనుగోళ్లను పెంచే మార్గాలను పరిశీలిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కానీ అమెరికాతో రక్షణ ఒప్పందాలను అంగీకరించే అవకాశం లేదని.. అందుకే ఎఫ్ 35 యుద్ధ విమానాల కొనుగోలుకు ఆసక్తి లేదని భారత్.. అమెరికా అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు బదులుగా రష్యా నుంచి 50-60 సుఖోయ్ సు-57లను కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఇండియా అమెరిక నుంచి రక్షణ రంగ ఎగుమతులు కాకుండా.. బంగారం దిగుమతి, కమ్యూనికేషన్ పరికరాలు, సహజవాయువు కొనుగోలు అంశాలను పరిశీలిస్తోంది. రాబోయే మూడు నాలుగు సంవత్సరాల్లో..ఈ కొనుగోళ్ల కారణంగా అమెరికాతో భారత్‌కున్న వాణిజ్య మిగులు కొంతమేర తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే భారత్ అమెరికాతో రక్షణ ఒప్పందాలకు బ్రేక్ ఇవ్వడం ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బే అంటున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో అనగా ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా టూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య రక్షణ రంగానికి సంబంధించి కీలక ఒప్పందం జరిగింది. అమెరికా ఎఫ్-35 ఫైటర్ జెట్లను మన దేశానికి అమ్మేందుకు ట్రంప్

## కేంద్రంలో బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తాం

- ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో రేవంత్ రెడ్డి
- 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి
- వాజపేయి, మోహన్ భాగవత్‌కి మోదీ చుక్కలు చూపారు
- దళిత, ఆదివాసీ పక్షాన కాంగ్రెస్
- ఉగ్రవాద నిర్మూలనలో ఇందిరాగాంధీ పాత్ర ఘనమైనది
- దేశానికి కోసం ప్రాణాలు అర్పించిన నేతలు ఇందిరా, రాజీవ్
- సోనియా త్యాగమే యూపీఏ విశ్వాసానికి పునాది
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని కొందరు విమర్శిస్తున్నారని, కానీ 140 ఏళ్ల క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం మొదలుపెట్టిందని ఆయన అన్నారు. భారత్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తలుచుకుంటే 2009లోనే ప్రధానమంత్రి అయ్యేవారని ఆయన అన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ ఆయన రాజీపడలేదని ఆయన వ్యాఖ్యానించారు.

## పాతాళంలో దాగినా
# వదలం

### భారీ సభలో పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక

- బ్రహ్మోస్ వల్ల పాక్‌కు నిద్రపట్టట్లేదు
- లక్నోలో తయారీ యూనిట్ ప్రారంభం
- దాడి చేస్తే మేడ్ ఇన్ ఇండియా మిసైళ్లు రెడీ
- ఉగ్ర స్థావరాలపై మరోసారి లక్ష్యంగాలిలి
- హర హర మహాదేవ్.. ప్రతీకారం తీర్చాం
- పహల్గామ్ బాధిత కుటుంబాలకు మోదీ నివాళి



2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో జరిగిన భారీ సభలో పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. మహాదేవుడికి అనేక రూపాలు ఉన్నాయి. ఒకటి కల్యాణం కోసం, మరొకటి రుద్ర రూపం. ఉగ్రవాదం, అన్యాయం జరిగినప్పుడు మహాదేవుడు రుద్ర రూపం ధరిస్తాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ప్రపంచం భారత్ ఈ రూపాన్ని చూసింది. భారత్‌పై దాడి చేసే వారిని పాతాళ లోకంలో ఉన్నా వదిలేది లేదని మోదీ అన్నారు. పాకిస్తాన్ మరో ఉగ్ర దాడికి పాల్పడితే, ఈసారి మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఈ విజయాన్ని సహించలేక పోతున్నారుఆపరేషన్ సింధూర్ విజయాన్ని ప్రశ్నించిన విపక్షాలపై మోదీ విరుచుకు పడ్డారు. కొందరు మన దేశంలోనే ఈ విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్, దాని బృందం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం చూసి కలత చెందుతున్నారు. మీకు ఆపరేషన్ సింధూర్ గురించి గర్వంగా లేదా? మన డ్రోన్లు, మిసైళు ఎంత ఖచ్చితంగా ఉగ్ర స్థావరాలను నాశనం చేశాయో చూశారా? పాకిస్తాన్ వైమానిక

## మంత్రి పదవికి బండి సంజయ్ గుడ్ బై?

- తెలంగాణ ఫోకస్‌లో బీజేపీ వ్యూహాలు
- కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులు
- ఆగస్ట్ 15 తర్వాత కీలక ప్రకటనలు
- పార్టీ బాధ్యతలపై బండి ఆసక్తి
- రాంచందర్‌కు అండగా బండి పర్యటనలు
- బండి స్థానంలో లక్ష్మణ్ రేస్‌లో?

2




**హైదరాబాద్-నవభూమి బ్యూరో**
తెలంగాణ కేంద్రంగా ఢిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావాలనే లక్ష్యంతో వ్యూహాలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో నెలకొని ఉన్న రాజకీయ పరిణా మాలు అనుకూలంగా మారుతున్నా యనే అంచనాతో పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. ఇక.. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల తరువాత కేంద్ర కేబినెట్ ప్రక్షాళన జరగ నుంది. అందులో భాగంగా బండి సంజయ్ ను మంత్రిగా తప్పించి.. కీలక బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. బండి స్థానంలో సీనియర్ నేత పేరు రేసులో ఉంది. కేంద్ర కేబినెట్ విస్తరణ..కేంద్ర కేబినెట్ లో కీలక మార్పులు - చేర్పులు చోటు చేసుకోనున్నాయి. త్వరలో జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు... భవిష్యత్ రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా మార్పుల పైన పార్టీ అధినాయకత్వం కసరత్తు చేస్తోంది. ఈ సారి కూర్పులో ఆరెస్సెస్ మార్క్ కనిపిస్తోంది. ఆగస్టు 15 తర్వాత బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ప్రకటన చేయనున్నారు. అదే విధంగా ఉపరాష్ట్రపతి పదవి పైన కీలక కసరత్తు కొనసాగుతోంది. కాగా, తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. ఏపీ నుంచి మరొకరికి కేంద్ర కేబినెట్‌లో అవకాశం దక్కనుంది.

## సైకో పాలనలో ప్రజలకు పాట్లు

- పవన్, బీజేపీతో పొత్తు రాష్ట్ర ప్రయోజనాల కోసమే
- అమరావతి మహిళలపై దౌర్జన్యం చేశారన్న ఆరోపణలు
- జగన్ అనుచరులపై బూతుల పంచాంగం వ్యాఖ్య
- నేరస్తులు రాజకీయ ముసుగులో వస్తున్నారని హెచ్చరిక
- ఇంటికో వ్యాపారవేత్త లక్ష్యంగా చంద్రబాబు పథకం
- వాట్సాప్ గవర్నెన్స్‌తో సర్టిఫికెట్ల సులభం
- నదుల అనుసంధానంతో నీటి కొరత నివారణ
- 2047 నాటికి దేశంలో నెం.1 రాష్ట్రంగా ఏపీని మారుస్తాం

2




**అమరావతి-నవభూమి ప్రతినిధి**
గత పాలన సైకో పాలన.. ఆర్థిక విధ్వంసం చేసి అందరినీ ఇబ్బంది పెట్టారు
ప్రకాశం జిల్లా: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారని, ఎన్నికల ముందు రాక్షస పాలన చూశామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ఇబ్బందిపడుతూ పెన్షన్లు పెంచారని అయితే కూటమి పాలనలో ఒక్కసారే పెన్షన్లు పెంచామని ప్రజలకు వివరించారు. ఐదేళ్లు ఏపీ ప్రజలు సైకో పాలన చూశారని సీఎం చంద్రబాబు కామెంట్స్ చేశారు. గత పాలనలో అందరినీ ఇబ్బందిపెట్టారని.. అందుకే, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ పొత్తు కోసం ముందుకువచ్చారని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి ఆడబిడ్డల పై జగన్ తన దినపత్రికలో దారుణంగా చిత్రీకరించారని చంద్రబాబు ఫైర్ అయ్యారు. జగన్ పొదిలి వచ్చిన సమయంలో ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని అడిగారని అయితే, వారిపై దౌర్జన్యం చేశారని చంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యక్తి గత జీవితాన్ని ఒక మాజీ ఎమ్మెల్యే విమర్శించాడని.. అతను పశు వుా లేకా మనిషా అర్థం కావడం లేదని చంద్రబాబు సీరియస్ కామెంట్స్ చేశారు. నేనైతే మరోసారి అలాంటివి జరగకుండా మందలించేవాడిని అని కానీ జగన్ ఆ మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి పరామర్శించాడని అన్నారు. అవసరమైతే ఇళ్లల్లోకి వెళ్లి టీడీపీ

## ప్రజ్వల్‌కు జీవిత ఖైదు

- రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు
- బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం
- దోషిగా తేల్చిన ప్రత్యేక న్యాయస్థానం

2



**బెంగళూరు-నవభూమి బ్యూరో**
ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను కోర్టు దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శిక్షను ఈ రోజు వెల్లడిస్తానని తెలిపింది. ఈ క్రమంలో తాజాగా ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. ఈ మేరకు బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే తీర్పు వెల్లడించారు! అవును... ఇంట్లో పనిమనిషిపై పదే పదే అత్యాచారానికి పాల్పడినట్లు నమోదైన కేసులో మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలిన నేపథ్యంలో తాజాగా శిక్ష ఖరారైంది. ఇందులో భాగంగా... అతనికి జీవిత ఖైదు పడింది. రూ.10 లక్షల జరిమానాను కోర్టు విధించింది. ఇదే సమయంలో.. బాధితురాలికి రూ. 7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. కాగా... హొళెనరసీపురలోని రేవన్న కుటుంబానికి చెందిన ఫామ్ హౌస్ లో ఇంటి పనిమనిషిగా పనిచేస్తున్న మహిళ (47).. 2021 నుండి ప్రజ్వల్ రేవణ్ణ తనపై పదే పదే అత్యాచారం చేశాడని 2024 ఏప్రిల్ 28న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో వీడియో రికార్డ్ చేసి, ఈ వ్యవహారం గురించి ఎవరికైనా చెబితే వాటిని బయట పెడతానని బెదిరించాడని ఆరోపించారు! అతడి ఫోన్ లో 2,000కు పైగా వీడియోలు ఉన్నాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్ పై నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ విదేశాలకు వెళ్లిపోయారు. అయితే.. కుటుంబసభ్యుల హెచ్చరికతో చివరకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అప్పటి నుంచి విచారణ కొనసాగుతోంది. ఈ

## షర్మిల స్థానంలో నూతన పీసీసీ చీఫ్ ఖరారు..!?

- ఏపీ కాంగ్రెస్‌లో కీలక మార్పులు సిద్ధం
- షర్మిలపై ఫిర్యాదులతో ఢిల్లీ నేతల అసంతృప్తి
- రాష్ట్ర స్థాయిలో పోరాటం లేదన్న విమర్శలు
- ఉత్తరాంధ్ర బీసీ మహిళకు చీఫ్ ఛాన్స్?
- కిల్లి కృపారాణి పేరు చర్చలోకి..

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి**
ఏపీలో పీసీసీకి కొత్త సారధి వస్తారా అంటే ప్రచారం మాత్రం అలాగే ఉంది. 2024 జనవరిలో షర్మిలను ఏపీసీసీ చీఫ్ గా ఎంపిక చేశారు. ఆమె 2021లో తెలంగాణాలో వైఎస్సార్ టీపీని స్థాపించారు. ఆమె తన పార్టీని 2023 చివరిలో కాంగ్రెస్ లో విలీనం చేశారు. దానికి ఫలితంగా ఆమెకు ఏపీలో పార్టీ పగ్గాలు అప్పగించారు. ఆమె వల్ల కాంగ్రెస్ కి ఏ మాత్రం లాభం కలగలేదు కానీ టీడీపీకి భారీగా రాజకీయ లబ్ధి చేకూరింది. చెల్లెమ్మ సెంటిమెంట్ పండి రాయలసీమ వ్యాప్తంగా వైసీపీ ఓటు బ్యాంకు కొట్టుకుని పోయింది. ఆ మేరకు టీడీపీ కూటమి గణనీయంగా లాభపడింది.

# నవ వార్త



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వారికి రూ. లక్ష లోపు రుణమాఫీ..!



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని పథకాలను ప్రారంభిస్తూ వస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పథకం.. లాంటి కార్యక్రమాలను ప్రారంభించింది. తాజాగా వారికోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేతన్నలకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేసింది. ఈ మేరకు యాదాద్రి జిల్లాలోని 2,380 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.19.24 కోట్ల నగదును విడుదల చేసింది. ఈ విషయాన్ని జిల్లా కమిటీ ప్రకటించింది. రుణమాఫీ ప్రక్రియలో భాగంగా 2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు చేనేత కార్మికులు తీసుకున్న రూ. లక్ష లోపు రుణాలను తాజాగా మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే చేనేత వస్త్రాల ఉత్పత్తి, నిర్వహణ, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకున్న రుణాలు రుణమాఫీ పరిధిలోకి వస్తాయని రేవంత్ సర్కార్ పేర్కొంది. మరోవైపు ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ కోసం గతంలో రాష్ట్ర ప్రభుత్వం 33 కోట్లు విడుదల చేసిందని, ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5691 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందనున్నారని, త్వరలోనే పరిశీలన ప్రక్రియ పూర్తిచేసి, నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక యాదాద్రి జిల్లాలో మొత్తం 43 చేనేత సొసైటీలు ఉన్నాయి. వీటిలో వేలమంది కార్మికులు సభ్యులుగా ఉన్నారు.

### సికింద్రాబాద్ 'సృష్టి' ఘటన..


## ఫెర్టిలిటీ సెంటర్లపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్-నవభూమి:** సరోగసీ పేరుతో మానవ అక్రమ రవాణాకు పాల్పడిన సికింద్రాబాద్ 'సృష్టి' ఫర్టిలిటీ సెంటర్ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని ఫర్టిలిటీ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపట్టాలని నిర్ణయించింది. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ తనిఖీలను పర్యవేక్షించడానికి వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ సంగీత సత్యనారాయణ నేతృత్వంలో 35 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫర్టిలిటీ సెంటర్లలో సోదాలు నిర్వహించి, నిబంధనలను పరిశీలించనున్నాయి.

తెలంగాణలో మొత్తం 381 ఐవీఎఫ్ సెంటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో అత్యధికంగా హైదరాబాద్ పరిధిలోనే 157 సెంటర్లు ఉన్నాయి. ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో మూడు రోజుల పాటు తనిఖీలు చేపట్టనున్నారు. ఆ తర్వాత ఉమ్మడి జిల్లాల వారీగా మిగిలిన సెంటర్లను తనిఖీ చేస్తారు. ఈ తనిఖీల కోసం 29 అంశాలతో కూడిన ప్రత్యేక చెక్‌లిస్ట్‌ను రూపొందించారు. ఫర్టిలిటీ సెంటర్ల లైసెన్సులు, రికార్డులు, వైద్య విధానాలు, సరోగసీ నిబంధనల అమలు వంటి అంశాలను ఈ బృందాలు క్షుణ్ణంగా పరిశీలించనున్నాయి. తనిఖీల అనంతరం మూడు రోజుల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని కమిషనర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.'సృష్టి' ఫర్టిలిటీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నమ్రతను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. పోలీసులు నమ్రతను సుమారు 3-4 గంటల పాటు డీసీపీ పర్యవేక్షణలో విచారించారు. మొదట సమాధానం చెప్పడానికి మొండికేసిన ఆమె, ఆ తర్వాత తనకేం తెలియదు, అంతా సక్రమంగానే ఉంది అంటూ పొడిపొడిగా సమాధానాలు ఇచ్చారు. హైదరాబాద్‌లోని రోగులకు సంబంధించిన రికార్డులు మాయం చేయడంపై పోలీసులు ప్రశ్నించగా.. ఆచితూచి స్పందించినట్లు తెలిసింది. తన పేరు మీద క్లినిక్ నిర్వహించడం లేదని, వైద్యవృత్తిలో నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నానని నమ్రత వాదించారు.మొదటి రోజు విచారణ అనంతరం నమ్రతకు వైద్య పరీక్షలు నిర్వహించి, మహిళా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను నేడు మరోసారి విచారించనున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో, ఇలాంటి అక్రమాలకు పాల్పడే ఇతర సెంటర్లపైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది.

## ప్రమాదంలో హైదరాబాద్ ఐటీ ఉద్యోగుల ఆరోగ్యం..

### 84% మందికి ఫ్యాటీ లివర్



**హైదరాబాద్-నవభూమి:** సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంటే వారానికి ఐదు రోజులే పని చేస్తూ.. భారీ జీతాలు, విలాసవం తమైన జీవితం గడుపుతారనే అభిప్రా యం ఉంది. అయితే ఇది కేవలం నాణేనికి ఒక వైపు మాత్రమే. ఆకర్షణీయమైన జీతాలు, హైఫై లైఫ్ స్టైల్ ఉన్నప్పటికీ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనేక రకాల ఒత్తిడికి, అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. డెడ్‌లైన్స్, ప్రాజెక్ట్ ఒత్తిళ్లు, రాత్రిపూట కూడా పని చేయాల్సి రావడం వంటి కారణాల వల్ల మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కంప్యూటర్ల ముందు గంటల తరబడి కూర్చోవడం వల్ల శారీరక శ్రమ లేక తీవ్ర అనారోగ్యం బారినపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగుల్లో ఫ్యాటీ లివర్ సమస్యలు అధికంగా ఉన్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జే.పీ. నడ్డా లోక్‌సభలో వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక పరిశోధనలో 84 శాతం మంది ఐటీ ఉద్యోగులకు మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నట్లు తేలిందని, 71 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారని చెప్పారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు.2025లో 'నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్' లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. హైదరాబాద్‌లోని 345 మంది ఐటీ ఉద్యోగుల్లో 118 మందికి (34.20%) మెటబాలిక్ సింద్రోమ్ ఉందని, 290 మందికి (84.06%) కాలేయంలో కొవ్వు పేరుకుపోయిందని తేలింది. ఇది ఐటీ ఉద్యోగుల్లో తీవ్రతను సూచిస్తుంది. ఈ సమస్యపై కేంద్రం స్పందిస్తూ.. (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) సహకారంతో ఇండియన్ మెటబాలిక్ అండ్ లివర్ డిసీజ్ ఫేజ్-1 కింద ఫ్యాటీ లివర్ వ్యాధికి సంబంధించిన ప్రాంతీయ ప్రమాద కారకాలను అధ్యయనం చేస్తున్నట్లు నడ్డా తెలిపారు. అలాగే, ఆరోగ్య మంత్రిత్వ శాఖ నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ నివారణ, నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం కింద కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది.ఐటీ ఉద్యోగులు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని చెప్పారు. జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, చక్కెర, సంతృప్త కొవ్వు పదార్థాల వినియోగాన్ని తగ్గించాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించాలని, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, అవసరమైనవారిని సరైన వైద్య సలహాల కోసం పంపించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది.

## మంత్రి సురేఖకు బిగ్ షాక్

**(1వపేజీ తరువాయి)**న్యాయవాదులు కోర్టుకు నివేదించారు. ఈ ఆరోపణలు తన ప్రతిష్టకు భంగం కలిగించాయని పేర్కొంటూ కేటీఆర్ పరువు నష్టం దావాను దాఖలు చేశారు. కేటీఆర్ దాఖలు చేసిన ఈ పరువు నష్టం దావాను బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 356 కింద పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించింది. కొండా సురేఖ న్యాయవాది అభ్యంతరాల తిరస్కరణ: ఈ కేసు విచారణ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తరపు న్యాయవాది కోర్టులో కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన ఫిర్యాదు ఊహాగానాల ఆధారంగా ఉందని, సరైన సమాచారం లేదని, అలాగే ఫిర్యాదు చేసిన పోలీస్ స్టేషన్ పరిధి వంటి అంశాలపై వారు అభ్యంతరాలు లేవనెత్తారు. అయితే, కొండా సురేఖ న్యాయవాది వ్యక్తం చేసిన ఈ అభ్యంతరాలను నాంపల్లి కోర్టు తోసిపుచ్చింది. కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల వాదనలను న్యాయస్థానం ఏకీభవించింది. కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని కేటీఆర్ తరపు న్యాయవాది బలంగా వాదించారు. ఈ వాదనతో ఏకీభవించిన కోర్టు, నిందితురాలిపై క్రిమినల్ కేసు నమోదు చేయవచ్చని తీర్పునిచ్చింది. ఈ ఆదేశాలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠ నెలకొంది. ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

## బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టి లండన్‌లో క్రికెట్ ఎంజాయ్ చేస్తున్న మాల్యా, లలిత్ మోదీ!



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టి లండన్‌లో క్రికెట్ ఎంజాయ్ చేస్తున్న మాల్యా, లలిత్ మోదీ!

భారతీయ బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించకుండా విదేశాలకు పారిపోయిన విజయ్ మాల్యా, లలిత్ మోదీలు మరోసారి వార్తల్లోకి వచ్చారు. ప్రస్తుతం బ్రిటన్‌లో నివసిస్తున్న ఈ ఇద్దరూ, లండన్‌లో జరుగుతున్న భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్‌ను కలిసి చూస్తూ కనిపించారు. ఈ సందర్భంగా వారితో వెస్టిండీస్ క్రికెటర్ క్రిస్ గేల్ కూడా ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది.

**-క్రికెట్ మ్యాచ్‌లో హంగామా**

లలిత్ మోదీ స్వయంగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేశారు. అందులో ఆయన తన స్నేహితురాలు రీమా బౌరీ, విజయ్ మాల్యా, క్రిస్ గేల్‌తో కలిసి మ్యాచ్‌ను ఆనందిస్తున్నట్లు కనిపించింది. వారితో పాటు ఫరూక్ ఇంజినీర్, రాడ్ బ్రాన్స్‌గ్రోవ్‌లతో కూడా దిగిన ఫోటోలను ఆయన షేర్ చేశారు.

**-విజయ్ మాల్యాపై ఆరోపణలు**

కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పేరుతో వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన కేసులో విజయ్ మాల్యా నిందితుడు. 2016 మార్చిలో దేశం విడిచి బ్రిటన్‌కు పారిపోయినప్పటి నుంచి అక్కడే ఉంటున్నాడు. భారత ప్రభుత్వం అతన్ని వెనక్కి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, మాల్యా మాత్రం ఇటీవల కర్ణాటక హైకోర్టులో తనపై అన్యాయంగా వసూలు చేశారంటూ బ్యాంకులకు వ్యతిరేకంగా కేసు వేశారు.

**-లలిత్ మోదీ వ్యవహారం**

ఐపీఎల్ వ్యవస్థాపకుడైన లలిత్ మోదీపై కూడా అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. వాటి కారణంగానే ఆయన దేశం విడిచి బ్రిటన్‌కు వెళ్లిపోయారు, అప్పటినుంచి అక్కడే ఉంటున్నారు.

**క్రిస్ గేల్‌తో బంధం..** క్రిస్ గేల్ గతంలో మాల్యా యాజమాన్యంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఐపీఎల్‌లో ఆడాడు. మాల్యాతో అతనికి మంచి సంబంధాలు ఉండటం వల్ల, ఈ ముగ్గురూ కలిసి కనిపించడం ఆశ్చర్యమేమీ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయినప్పటికీ, మాల్యా, లలిత్ మోదీలు లండన్‌లో చాలా ఆనందంగా జీవిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇది భారత చట్ట వ్యవస్థ వీరిపై పట్టు సాధించలేదా అనే ప్రశ్నలను మరోసారి లేవనెత్తుతోంది.

### రూ.51 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం..

## రికార్డ్ సృష్టించిన నవోదయ విద్యార్థిని..



**మంచిర్యాల-నవభూమి:** మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక సాధారణ వ్యవసాయ కూలీల కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని.. తన ప్రతిభతో మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలో ఉద్యోగం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకున్న రవీన అనే విద్యార్థిని.. ఈ ఏడాది రూ. 51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగానికి ఎంపికైంది. ఈ శుభవార్తను జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ రేపాల కృష్ణ తెలిపారు.

రవీన విద్యా ప్రస్థానం..రవీన విజయం ఎందరికో స్ఫూర్తినిస్తోంది. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, ముడిమడుగు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు బదావత్ ప్రభాకర్-వనిత దంపతుల కుమార్తె రవీన. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చినా.. చదువుపై ఆమెకున్న ఆసక్తి, పట్టుదల ఆమెను ఉన్నత స్థానానికి చేర్చాయి. రవీన 6వ తరగతిలో జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందింది. 12వ తరగతి వరకు అక్కడే కష్టపడి చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆ తర్వాత 2022లో ఆమె దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ అయిన 'అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ )'లో ప్రవేశం పొందింది.ఐఐటీ అలహాబాద్‌లో తన ఉన్నత విద్యను అభ్యసిస్తున్న రవీన, ఇటీవల అక్కడ నిర్వహించిన ప్రాంగణ నియామకాల (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్)లో తన ప్రతిభను చాటుకుంది. ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఆమె ఎంపికై.. సంవత్సరానికి రూ. 51 లక్షల భారీ వేతనంతో ఉద్యోగాన్ని దక్కించుకుంది.రవీన విజయం పట్ల ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, సన్నిహితులు, తోటి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలైన జేఈఈ మెయిన్ అడ్వాన్స్‌డ్ వంటి వాటిలో ఉత్తీర్ణత సాధించి ఐఐటీలో సీటు సంపాదించడమే గొప్ప విషయంగా భావిస్తారు.

అలాంటి ఐఐటీ నుంచి మైక్రోసాఫ్ట్‌లో ఇంత భారీ ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం నిజంగా అసాధారణ విజయం. ఈ విజయం తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి స్ఫూర్తినిస్తుంది. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని రవీన నిరూపించింది. ఇటీవల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలు సాధిస్తున్నవారి సంఖ్య పెరిగిపోతోంది.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి మొన్న జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో దాదాపు రూ.46 లక్షల భారీ ప్యాకేజీతో ఉద్యోగం సాధించాడు.

ఇలా విద్యార్థులకు ప్రతిభ ఉంటే.. ఎంతటి ఉద్యోగం అయినా.. వాళ్ల కాళ్ల దగ్గర ఉండాల్సిందే అని అనడంలో ఇవే నిదర్శనాలు.

## ఒకే ఆధార్ నంబర్ ఇద్దరికి







**హైదరాబాద్-నవభూమి:** దేశంలో ప్రతి వ్యక్తికి ఇచ్చే ఒక ప్రత్యేక గుర్తింపు కార్డు ఆధార్ కార్డు ఆధార్ కార్డు భారతదేశంలో అనేక ప్రయోజనాల కోసం అవసరం. 12 అంకెల ఈ ప్రత్యేక గుర్తింపు కార్డు భారతీయ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసే కార్డు. వ్యక్తి గుర్తింపు చిరునామా రుజువు గాను, అనేక ప్రభుత్వ సేవలకు, సబ్సిడీలకు గాను ఉపయోగిస్తారు.

**ఆధార్ కార్డుల జారీ, ఉపయోగం ఇలా**

బ్యాంకు ఖాతాలు తెరవడానికి మొబైల్ ఫోన్ నెంబర్లకు సిమ్ కార్డ్ లు కొనుగోలు చేయడానికి, ఇతర అధికారిక సేవలు కోసం ఆధార్ కార్డును ఉపయోగిస్తారు.ఆధార్ నంబర్ ప్రతి వ్యక్తికి ప్రత్యేకంగా ఉంటుంది. ఒకే ఆధార్ నంబర్‌ను ఇద్దరు వ్యక్తులకు జారీ చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇది బయోమెట్రిక్ డేటాతో లింక్ చేయబడి ఉంటుంది. మనకు ఆధార్ నంబర్ కేటాయించేటప్పుడు వేలిముద్రలతో పాటు ఐరిస్ కూడా తీసుకుంటారు.

**ఒకే నంబర్ ఇద్దరికీ ఇస్తే ఇబ్బందులు**

పేరు, చిరునామా, పుట్టిన తేదీ వంటి సమాచారాలను తీసుకుని వాటి ఆధారంగా ఆధార్ నెంబర్ను కేటాయిస్తారు. అయితే ఎవరికి వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా ఉండే ఆధార్ ఒకే నెంబర్ మీద ఇద్దరికి జారీ చేస్తే ఆయా ఆధార్ కార్డులు తీసుకున్నవారు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక అటువంటి సంఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్‌లోని రెండు కుటుంబాలకు చెందిన ఇద్దరు బాలురకు ఒకే ఆధార్ నంబర్ వచ్చింది. దీంతో ఆ బాలుర కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన మనుబోతుల సుమన్ కుమారుడు ధనుష్, కత్తెరపెల్లి బాబు కుమారుడు శివకు ఒకే ఆధార్ నంబర్ (3996 7128 3843) జారీ అయింది.స్కూల్ లో ఆధార్ డేటా ఎంట్రీ సమయంలో వెలుగులోకి విషయం

ప్రస్తుతం ధనుష్ 4వ తరగతి, శివ 5వ తరగతి చదువుతున్నారు. పాఠశాలలో చేర్పించేటప్పుడు ఇద్దరి ఆధార్ నంబర్లు ఒకటే అన్న విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ బాలురకి సంబంధించి ఆధార్ కార్డును ఉపయోగించే క్రమంలో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. అయితే ఇది సాంకేతిక లోపంతో గనుక జరిగి ఉంటే వెంటనే హెల్ప్‌లైన్ (1947) లేదా ఆధార్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు దానిని సవరించే అవకాశం ఉంటుందని ఈ విషయం తెలిసిన అధికారులు చెబుతున్నారు.

## సైకో పాలనలో ప్రజలకు పాట్లు

**(1వపేజీ తరువాయి)**వాళ్ళని లేపేస్తామని జగన్ అన్నాడని, నేను ఒకసారి ఏమారితే నారాసుర రక్త చరిత్ర అని జగన్ తన పత్రికలో రాశారని చంద్రబాబు కామెంట్స్ చేశారు.

గుంటూరులో జగన్ కారు కింద కార్యకర్తలు పడితే చికిత్స చేయకుండా పక్కన పడేశారన్నారు. జగన్‌ని చూసి వారి నాయకులు, కార్యకర్తలు గొడ్డలి వేట్లు, బూతుల పంచాంగం, రప్పారప్పా అంటూ నేర్చుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. జగన్ లేపేస్తే చూస్తూ ఊరుకోమని ఇక్కడ ఉండేది సీబీఎన్ అని చంద్రబాబు హెచ్చరించారు. గతంలో తీవ్రవాదులు, ముఠా నాయకులపై పోరాడానని, ఇప్పుడు ఇలాంటి నేరస్తులు రాజకీయ ముసుగులో వస్తున్నారని.. ఆ ముసుగులు తొలగించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ప్రకాశం జిల్లాలో సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకానికి దర్శి నియోజకవర్గం తూర్పువీరాయపాలెం గ్రామం నుంచి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటికి ఒక వ్యాపారవేత్తని తయారు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇంటికొక సాఫ్ట్‌వేర్‌ని తయారు చేయాలని ఆలోచన చేశామని, ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సాఫ్ట్‌వేర్ మనవాళ్లే ఉన్నారన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్..అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెడతామని కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రంగా రీజనల్ కేంద్రాలు పెడతామని, ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు.

**ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం**

వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చినట్లు చెప్పిన సీఎం చంద్రబాబు రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. పంటలకు ఎరువులు ఎక్కువ వేయడం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని కాబట్టి, ప్రకృతి సేద్యమే ఆరోగ్యానికి మంచిదని వివరించారు. రైతు కూలీలు చిక్కడం లేదని వ్యవసాయంలో టెక్నాలజీని తీసుకొచ్చామన్నారు. అమెరికా పెంచిన టారిఫ్ వలన ఆక్వా రైతులకు ఇబ్బందని, దీనిపై ఆక్వా రైతులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

**నదులు అనుసంధానం చేస్తాం**

రాష్ట్రంలో 1000 టీఎంసీల నీటితో రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయని, రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేయడానికి నదులు అనుసంధానం చేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లు కూడా రిపేరు చేయలేదని, తాము గుండ్లకమ్మ గేట్లు పెట్టడంతో పాటు నీళ్లు నిల్వ చేశామని తెలిపారు. 1995-96లో వెలుగొండ ప్రాజెక్ట్ తానే ప్రారంభించానని, వెలుగొండ పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు.

## ట్రంప్ బెదిరింపులు.. షాకిచ్చిన ఇండియా

**(1వపేజీ తరువాయి)**అనంతరం అమెరికా అధ్యక్షుడు దీని గురించి ప్రకటన చేశారు. భారత్-అమెరికా మధ్య ఉన్నలోటును తగ్గించడానికి ఇండియా అగ్రరాజ్యం నుంచి మరిన్ని కొనుగోళ్లు చేస్తుందని తెలిపారు. అయితే సుంకాల విషయంలో మాత్రం భారత్‌నూ వదలబోమన్నారు ట్రంప్. ఈక్రమంలో రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతోన్న సమయంలో.. ట్రంప్ భారత్ మీద 25శాతం సుంకాలతోపాటు పెనాల్టీ అంటూ దూకుడు పెంచారు. ఈక్రమంలోనే భారత్ అమెరికాతో రక్షణ ఒప్పందాలను పున:సమీక్షించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## మంత్రి పదవికి బండి సంజయ్ గుడ్ బై

**(1వపేజీ తరువాయి)**నుంచి ప్రస్తుతం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తనకు మంత్రివర్గం నుంచి విముక్తి కల్పించాలని కోరటం సంచలనంగా మారుతోంది.ఈ నెల 20వ తేదీ తరువాత కేంద్ర మంత్రివర్గాన్ని పెద్ద ఎత్తున పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉంది. పలువురు మంత్రులకు ఉద్వాసన పలుకుతారని.. ముఖ్యంగా కొంతమంది మాజీ బ్యూరోక్రాట్లను పక్కన పెడతారని భావిస్తున్నారు. వారి స్థానంలో.. పార్టీలో చిరకాలం పనిచేసిన, సంఘ్‌కు సన్నిహితులైన వారికి స్థానం లభించనుంది. విదేశాంగమంత్రి జైశంకర్‌తో పాటు హర్దీప్ పురి, అర్జున్ రాం మేఘ్వాల్, అశ్వినీ వైష్ణవ్ వంటి వారి సేవల విషయంలో ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరికి జాతీయ స్థాయిలో, రాష్ట్రాల్లో పార్టీ బాధ్యతలను అప్పగించాలనే ఆలోచన తో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి శివరాజ్ సింగ్ చౌహాన్, ధర్మేంద్రప్రధాన్, మనోహర్ లాల్ ఖట్టర్, ప్రహ్లాద్ జోషి పేర్లు ప్రచారంలోకి వచ్చాయి.తనకు మంత్రి పదవి వద్దని.. పార్టీని తెలంగాణలో అధికారంలోకి తెచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేయాలనుకుంటున్నానని నేరుగా ప్రధాని మోదీ.. అమిత్ షా కు బండి సంజయ్ కోరారు. మంత్రి గా బాధ్యతల కారణంగా పార్టీలో క్రియాశీలకంగా పని చేయలేకపోతున్నట్లు వారికి వివరించారు. ఆరెస్సెస్ పెద్దలు సైతం తెలంగాణలో బండి సంజయ్ పార్టీకి అవసరమని.. ఆయనకు పార్టీ బాధ్యతలే అప్పగించాలని సూచించినట్లు తెలుస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన రాంచందర్ రావుకు అండగా బండి సంజయ్ విస్తృతంగా రాష్ట్ర పర్యటనలు చేపట్టేలా ప్రణాళికలు సిద్దం అవుతున్నాయి. బండి సంజయ్ అభ్యర్థన పట్ల ప్రధాని సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో, బండి స్థానంలో లక్ష్మణ్ కు కేంద్ర మంత్రివర్గంలో ఛాన్స్ కనిపిస్తోంది. వచ్చే వారం ఈ మొత్తం వ్యవహారం పైన స్పష్టత రానుంది.

## షర్మిల స్థానంలో నూతన పీసీసీ చీఫ్ ఖరారు..!?

**(1వపేజీ తరువాయి)**అప్పగిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. నూతన పీసీసీ చీఫ్ ఏపీ కాంగ్రెస్ కు కొత్త సారథి వస్తున్నారని పార్టీ నేతల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. 2024 జనవరిలో షర్మిలకు ఏరి కోరి పీసీసీ పగ్గాలు అప్పగించారు. తన అన్న జగన్ తో విభేదించి 2021 లో తెలంగాణలో పార్టీ స్థాపించిన షర్మిల.. ఆ తరువాత కాంగ్రెస్ లో చేరారు. తొలుత రాజ్యసభ పదవి ఇవ్వాలని భావించినా.. ఏపీ బాధ్యతలు కేటాయించారు. ఆ ఎన్నికల్లో జగన్ లక్ష్యంగా షర్మిల ప్రచారం చేసారు. కడప నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత కూటమి ప్రభుత్వం ఏర్పడింది. కేంద్రంలో బీజేపీ కూటమి పైన కాంగ్రెస్ నాయకత్వం పోరాడుతుంటే.. రాష్ట్రంలో మాత్రం షర్మిల కూటమి కంటే.. తన అన్న పైన రాజకీయ పోరాటానికి ప్రాధాన్యత ఇస్తున్నారని పెద్ద ఎత్తున ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్లాయి. షర్మిల స్థానంలో జగన్ ను రాజకీయంగా 2024 ఎన్నికల్లో దెబ్బ తీయటానికి షర్మిల ప్రాధాన్యత ఇచ్చారు. పీసీసీ చీఫ్ గా పగ్గాలు చేపట్టిన తరువాత పార్టీ బలోపేతం కోసం ఏం చేయటం లేదని విజయవాడకు చెందిన నేతలు తాజాగా నేరుగా రాహుల్ గాంధీ కార్యాలయానికి ఫిర్యాదులు చేసారు. కాంగ్రెస్‌లో అనేక మంది సీనియర్ నాయకులు ఉన్నా, వారిని సమన్వయం చేయడంలో షర్మిల సఫలం కాలేకపోతున్నారనే విమర్శ ఉంది. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు... ఛాలెంజ్ లు మినహా పార్టీ కోసం షర్మిల ప్రణాళికా బద్ధంగా.. నిర్మాణాత్మకంగా వ్యవహరించం లేదనే వాదన ఉంది. కూటమి ప్రభుత్వం పైన దూకుడుగా వెళ్లకపోవటం కాంగ్రెస్ పార్టీకి మరింత నష్టాన్ని తెచ్చినట్టే అనే అభిప్రాయం బలంగా ఉంది. ముఖ్యంగా సీనియర్ నేతలు షర్మిల విధానాలపై అసంతృప్తిగా ఉన్నారని ఢిల్లీ నేతలు గుర్తించారు. బీసీ మహిళకు ఛాన్స్ ఈ నేపథ్యంలో షర్మిల స్థానంలో ఉత్తరాంధ్రకు చెందిన బీసీ మహిళకు పీసీసీ పగ్గాలు ఇవ్వాలని పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీజేపీ సైతం ఉత్తరాంధ్ర బీసీకే పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. పీసీసీ చీఫ్ గా కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పేరు రేసులోకి వచ్చింది. ఢిల్లీ లో కొద్ది రోజుల క్రితం ఆమె రాహుల్, ఖర్గేను కలిసారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆమె వైద్యరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చినవారు. 2009లో ఎంపీగా గెలిచిన ఆమెకు కేంద్ర ప్రభుత్వంలో సహాయ మంత్రిపదవి లభించింది. 2019కి ముందు వైసీపీలో చేరినా అక్కడ పెద్దగా అవకాశం రాక, మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు పీసీసీ నూతన చీఫ్ గా అవకాశం దక్కనున్నట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. షర్మిలకు పార్టీ జాతీయ కార్యదర్శి పదవి ఇస్తారని చెబుతున్నారు. దీంతో, ఇప్పుడు పీసీసీ చీఫ్ విషయంలో కాంగ్రెస్ తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది..

## ప్రజ్వల్‌కు జీవితఖైదు

**(1వపేజీ తరువాయి)**క్రమంలో 14 నెలలుగా ప్రజ్వల్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో... అతడిని దోషిగా తేలుస్తూ ఆగస్టు 1న కోర్టు తీర్పు ప్రకటించింది. ఆ సమయంలో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని ప్రజ్వల్ వేడుకున్నాడు.. బిగ్గరగా ఏడ్చాడు.. కన్నీరుమున్నీరుగా విలపించాడు.. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. బాధితురాలి తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిఎన్ జగదీష్ స్పందిస్తూ... ఆమెపై పదే పదే అత్యాచారం చేసి, బ్లాక్ మెయిల్ చేశారని, లైంగిక వేధింపుల వీడియో చూసిన తర్వాత ఆమె ఆత్మహత్య చేసుకుని చనిపోవాలని కూడా భావించారని తెలిపారు. లైంగిక వేధింపుల వీడియోలు ప్రజ్వల్ క్రూరమైన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని మీడియాతో వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో... అతను సిట్టింగ్ ఎంపీ అని.. అతనికి చట్టం గురించి పూర్తిగా తెలుసని.. అయినప్పటికీ అలాంటి చర్యలకు పాల్పడ్డాడని.. అతను చాలా మంది మహిళల వీడియోలను రికార్డ్ చేసే అలవాటు ఉన్న నేరస్థుడని తెలిపారు!

## హిమాచల్‌లో జలవిలయం.. కళ్ల ముందే కూలిన డ్యామ్..



**సిమ్లా-నవభూమి:** హిమాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి ప్రకోపించింది. కులు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తడంతో శుక్రవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా సంభవించిన క్లౌడ్‌బరస్ట్ (కుండపోత వర్షం) కారణంగా మలానా నది ఉగ్రరూపం దాల్చింది. ఈ వరద ధాటికి మలానా- హైడ్రోపవర్ ప్రాజెక్టుకు చెందిన కాఫర్‌డ్యామ్ పూర్తిగా కుప్పకూలిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్థానిక నివేదికల ప్రకారం, ఈ జలప్రళయంలో మలానా బ్యారేజ్ పూర్తిగా ధ్వంసమైంది. ఓ స్థానికుడు చిత్రీకరించిన వీడియోలో, డ్యామ్ శిథిలావస్థకు చేరిన దృశ్యాలు, లోయ అంతటా చెల్లాచెదురుగా పడి ఉన్న భారీ శిథిలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆకస్మిక వరద ఉధృతికి కార్లు, వంతెనలు, ఇళ్లు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి.

ఈ విపత్తు కారణంగా సుమారు 30 మంది వరదల్లో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో నలుగురైదుగురు కార్మికులు హైడ్రోపవర్ ప్రాజెక్టుకు చెందిన ఓ సొరంగంలో చిక్కుకున్నట్లు సమాచారం. మరో 20-25 మంది వరద ప్రభావిత ప్రాంతంలో బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయారు. నిరాశ్రయులైన వీరంతా పాడుబడిన భవనాల్లో తలదాచుకుంటున్నారని, వారికి ఆహారం, మంచి నీరు అందుబాటులో లేవని తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), పోలీసులు, స్థానిక సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. వరదల కారణంగా రహదారులు పూర్తిగా కొట్టుకుపోవడంతో సహాయక సిబ్బంది దట్టమైన అటవీ ప్రాంతాల గుండా నడుచుకుంటూ ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ఉన్నతస్థాయి అత్యవసర సమావేశం నిర్వహించారు. కులులో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం అధికారికంగా నమోదు కాలేదని, అయితే పలువురు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. నష్టం పూర్తిస్థాయిలో

## అన్నాభావు సాఠె: దళిత సాహిత్య వైతాళికుడు


విద్యను దూరంగా ఉంచి, అక్షర జ్ఞానాన్ని ఒక ఆధిపత్య మార్గంగా నిలబెట్టి, అనాదిగా భారతీయ సమాజాన్ని కులధర్మాల ఆధారంగా విభజించిన చరిత్రలో, సాహిత్యాన్ని ఒక ఉద్యమ సాధనంగా ఉపయోగించి, విద్యా వెలుగును అన్యాయంతో యుద్ధం చేసే ఆయుధంగా మలచిన వారిలో అన్నాభావు సాఠె ఒక ప్రముఖ ప్రజానాయకుడు, రచయిత, దళిత సాహిత్య వైతాళికుడు. ఆయన జీవిత రచనలే కాదు %-% ఆయన జీవితం అంతా ఒక ఉదాత్త స్వరూప సాహిత్య కావ్యంగా నిలిచింది. చదువుకోని మనిషి సాహిత్యాన్ని ఎలా ఆవిష్కరించగలడో అన్న ప్రశ్నకు సమాధానం అన్నాభావు జీవితమే. అన్నా అసలు పేరు తుకారాం భావురావ్ సాఠె. ఆయన 1920 ఆగస్టు 1న మహారాష్ట్రలోని శోషిత మాంగ్ వర్గానికి చెందిన కుటుంబంలో జన్మించారు. ఈ వర్గం అణచివేతకు గురైన, జాతీయ చట్టాలకూ వెలివేసిన, శ్రామిక వర్గంలో అత్యంత పీడితమైన వర్గం. అన్నా బాల్యంలోనే తమాషా కళా ప్రదర్శనల ద్వారా సామూహిక జీవనాన్ని, పాటల ద్వారా ప్రజల గాథలను తనలో జీర్ణించుకున్నారు. ఇది ఆయన భవిష్యత్ రచనా శైలికి పునాదిగా నిలిచింది. పాఠశాల విద్య లేకపోయినా, జీవన పాఠశాల అన్నింటికన్నా గొప్పది అన్న బోధతో అక్షరాలపై ప్రేమ పెంచుకున్నారు. సినిమా పోస్టర్లపై అక్షరాల దృశ్యానుభవంతో చదవడం నేర్చుకుని, పాత్రికేయునిగా, రచయితగా మారిపోయారు. అన్నా రచనలు స్పష్టంగా 'వర్గ' అవగాహనను, సమాజంలో శ్రమ వర్గాల అసమానతలను, తాము అనుభవించిన దుర్భర జీవితాల సంక్షోభాలను బలంగా వెలికి తీయాయి. ఆయన రచనల్లో వాడిన భాష, వినియోగించిన శైలీ సంప్రదాయాలన్నీ జానపద జీవితం, నాటకీయ తత్వాలు కలగలిపిన చైతన్యకవిత్వంగా రూపుదిద్దుకున్నాయి. ఈ రచనలు చదివే పాఠకుడిని భావోద్వేగాలతో ఓలలాడిస్తాయి. అన్నా రచనలు ఓ పుస్తకంలో ముగియవుబీ ప్రజల నోట మాటలుగా మారతాయిబీ వేదికలపై పాటలుగా మారతాయిబీ ఉద్యమాల్లో నినాదాలుగా మారతాయి. 1943లో అన్నా ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ స్థాపనలో పాలుపంచుకున్నారు. ఇది ఆ సమయంలో కమ్యూనిస్టు వర్గాలు, సామాజిక న్యాయవాదులు సాంస్కృతిక చైతన్యం ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలన్న ఉద్దేశంతో చేసిన ఉద్యమం. దీనికి కొనసాగింపుగా 1944లో ఆయన 'రెడ్ ఫ్లాగ్ కల్చరల్ స్క్వాడ్' అనే తమాషా బృందాన్ని ప్రారంభించారు. ఈ బృందం జానపద కళా రూపాలలో సామాజిక సందేశాలను చేరవేసే గొప్ప ప్రయోగం. ఇది వినోదం కాదు %-% ఇది వ్యంగ్యం, వ్యతిరేకత, విమర్శ, ఉద్యమాన్ని కలబోసిన బలమైన సామూహిక గళం. అన్నా రచనలు 27 అంతర్జాతీయ భాషల్లోకి అనువదించబడ్డాయి. ఆయన రచనల్లో ముఖ్యంగా లిలి"ఫకీరా"లిలి, లిలి"జీవన్ లాట్టు"లిలి, లిలి"విత్‌యుచా జావబ"లిలి, లిలి"స్టాలిన్ గ్రాడ్"లిలి వంటి రచనలు ఆయన సామాజిక స్పృహ, వర్గసంఘర్షణపై అవగాహనకు నిదర్శనాలు. లిఫకీరాలి నవలలో శోషితుడి ప్రతిఘటన, ఉద్యమ మార్గం, ఆశావాదం అన్నీ ఒకేచోట వస్తాయి. ఇది కేవలం నవల కాదుబీ అది ఒక సామాజిక స్పష్టతను ప్రజల్లో కలిగించే ధర్మగ్రంథంగా మారింది. అన్నా తన రచనలను బాబాసాహెబ్ అంబేద్కర్‌కు అంకితం చేశారు. ఇది కేవలం అంకితం కాదు అది భావజాల బంధం, నిబద్ధతకు నిదర్శనం. అన్నా సాహిత్యాన్ని సామాజిక స్థితిగతుల పరిశీలనగా మాత్రమే చూడటం తక్కువైపోతుంది. అది ఒక ఉద్యమ పాఠశాల, ఒక మార్పు పథంగా సేవలందించింది. ఆయన నాటకాలు, కథలు, పాటలు, చలనచిత్రాల రూపంలో జీవిస్తూ, బహుళ దళిత, శ్రామిక సముదాయాల్లో అభిమానం సంపాదించాయి. ముఖ్యంగా 'లావణి', 'పోవాడా' వంటి మహారాష్ట్ర జానపద కళల్లో ఆయన రచనలు కొత్త శక్తిని పొందాయి. ప్రభుత్వం తమాషాలపై నిషేధం విధించినా, అన్నా వాటిని నాటక రూపంలో, కళా ప్రదర్శనల రూపంలో ముందుకు తీసుకెళ్లారు. రష్యా విప్లవం ఆధారంగా రాసిన 'స్టాలిన్ గ్రాడ్' నాటకం అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. దీనికి రష్యన్ భాషలో అనువాదం జరిగింది. 1961లో రష్యా పర్యటన చేసి, తన అనుభవాలను లిలి"మాజా రష్యా చా ప్రవాస్"లిలి అనే పుస్తకంగా రాశారు. ఇది రష్యా సందర్శన పట్ల భారతీయ రచయితల దృష్టిని మలచిన ప్రథమ ప్రయత్నాల్లో ఒకటి. రష్యాలో ఆయనను సమ్మానించటం, స్కాలర్‌షిప్ స్థాపించటం, ఆయన విగ్రహాన్ని మాస్కోలో ఏర్పాటు చేయటం అన్నా ప్రాముఖ్యతకు నిదర్శనాలు. ఇంతవరకూ ఒక అణగారిన వర్గానికి చెందిన రచయితకి వచ్చిన అంతర్జాతీయ గౌరవం అది మాత్రమే కావచ్చు. అన్నా నాయకత్వంలో 1958లో బొంబాయిలో నిర్వహించిన 'మొదటి దళిత సాహిత్య సమ్మేళనం' భారత సాహిత్య చరిత్రలో కీలక ఘట్టం. ఇందులో ఆయన ప్రకటించిన ప్రసంగం ఈ భూమి శేష్‌నాగ్ అనే పాము తలపై కాకుండా, దళితుల శ్రమపై నిలిచివుంది" అనే మాటలు భారత సాంఘిక నిర్మాణాన్ని గంభీరంగా విశ్లేషించే చారిత్రక వ్యాఖ్యగా నిలిచిపోయాయి. ఆయన భావజాలం ఒక వర్గ చైతన్యాన్ని గుండె పుట్టిన దగ్గర నుంచి ప్రోత్సహించింది. ఆయన రచనలు శోషితుడి బోధన కాదు శోషితునే మాట్లాడే భాష. అన్నా పుస్తకాలు ఆధారంగా అనేక సినిమాలు రూపొందాయి. ఇది ఆయన రచనల విజ్ఞానాత్మకత మాత్రమే కాదు, సామాజిక మానవత్వాన్ని ప్రతిబింబించే కథనశక్తికి నిదర్శనం. ఆయన రచనలు కళ, ఉద్యమం, ప్రజాగత సాహిత్యం మధ్య తేడాల్ని చెరిపేసాయి. కవి, రచయిత, నటుడు, దర్శకుడు, వేతన కార్మికుడు, విలేకరి.. అన్నా అనేక రంగాల్లో పండితుడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరుతో పాఠశాలలు, కళా సంస్థలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేసింది. మృతునికి పిమ్మట మహాత్మాగాంధీ మెమోరియల్ విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తూనే ఉంది ఇది కేవలం గౌరవార్థమే కాదు, దళిత బహుజనుల చరిత్రపై నిలిచిన గొప్ప సంఘ స్వరానికి భారత్‌చే ఇవ్వాల్సిన చారిత్రక న్యాయం. ఈయన జీవితాన్ని, రచనలను కేవలం వ్యక్తిగత ఘనతగా చూడకూడదు. ఇది భారతీయ బహుజనులు, శ్రామిక వర్గాలు, అనాదిగా అణగారినవారందరికీ ఒక ప్రేరణా మార్గద ర్శకత. శిక్షణ లేకుండా, అవకాశాలు లేకుండా, అసమానతలతో నిండి ఉన్న ప్రపంచంలో తన కళను, జీవనాన్ని మార్పు కోసం అంకితం చేసిన వ్యక్తి అన్నా భావు సాఠె. ప్రజల సాహిత్యానికి, ప్రజల ఉద్యమాలకు, ప్రజల గౌరవానికి ఆయన ఒక అస్త్రంగా మారారు. భారతదేశ సామాజిక చరిత్రలో ఆయన పేరు నిలిచి ఉండబోతుంది.. శ్రమజీవుల శబ్దం రూపంలో, నినాదంగా, పాటలుగా, నాటకాలుగా, ఉద్యమంగా.

# శ్వాస నీది... కానీ బాధ్యత కూడా నీదే!



ప్రతి సంవత్సరం ఆగస్టు 1న ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ దినం సందర్భంగా ప్రజల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ప్రోత్సహించడం, బాధితులకు వైద్య, మానసిక, సామాజిక మద్దతు కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నాయి. కాబట్టి, ఈ తీవ్రమైన సమస్యపై ఆరోగ్య రంగంతో పాటు సమాజం మొత్తం కూడా తీవ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఊపిరితిత్తుల్లోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగి గడ్డలుగా మారే రుగ్మత. ఇది ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తుంది. దీనిని ప్రధానంగా నాన్-స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ (సుమారు 85 శాతం), వేగంగా వ్యాపించే స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ (15 శాతం) అనే రెండు రకాలుగా విభజిస్తారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ ప్రకారం, 2022లో 24.8 లక్షల కొత్త ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు (మొత్తం క్యాన్సర్‌లలో 12.4 శాతం), 18 లక్షల మరణాలు (మొత్తం క్యాన్సర్ మరణాలలో 18.7 శాతం) నమోదయ్యాయి. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ అంచనాల ప్రకారం 2025లో అమెరికాలో 2,26,650 కొత్త కేసులు, 1,24,730 మరణాలు నమోదయ్యే అవకాశముంది. పురుషులలో 64,190 మరణాలు, స్త్రీలలో 60,540 మరణాలు సంభవించవచ్చని అంచనా. 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 46.2 లక్షల కొత్త కేసులు, 35.5 లక్షల మరణాలు సంభవించవచ్చని అంచనా వేయబడింది, ముఖ్యంగా జనాభా పెరుగుదల, ధూమపానం అధికంగా ఉన్న దేశాల్లో ఈ ప్రభావం



ఎక్కువగా కనిపించనుంది.

ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులలో దాదాపు 40 శాతం చైనా దేశానికే చెందుతున్నాయి, ముఖ్యంగా పురుషులలో 37.5 శాతం ధూమపానం కారణంగా ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. అధిక హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ కలిగిన దేశాలలో వయస్సుకు అనుగుణంగా లెక్కించిన %ూూ×=% (ఏజ్-స్టాండర్డైజ్డ్ ఇన్సిడెన్స్ రేట్) 2.06 నుంచి 39.38 వరకు, మరణ రేటు 1.95 నుంచి 31.70 వరకు నమోదవుతోంది. 2025 నాటికి స్త్రీలలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు డెన్మార్క్, బ్రెజిల్, కొలంబియా వంటి దేశాలలో పురుషుల కేసులను మించవచ్చని అంచనా. ఈ అంచనా 2024 లాన్సెట్ జర్నల్, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్సీ) నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఈ దేశాలలో స్త్రీలలో ధూమపానం రేటు గత కొన్ని దశాబ్దాలుగా పెరిగింది, వాయు కాలుష్యం, జీవనశైలి మార్పులు కూడా ఈ ట్రెండ్‌కు దోహదం చేస్తున్నాయి. గ్లోబోకాన్ 2022 డేటా ప్రకారం, స్త్రీలలో ఏజ్-స్టాండర్డైజ్డ్ ఇన్సిడెన్స్ రేట్ 2010లో 16.8 నుండి 2035 నాటికి 17.1కి పెరగవచ్చని, పురుషులలో 27.6కి తగ్గవచ్చని అంచనా. అమెరికాలో 2013%-%2022 మధ్య కొత్త కేసుల సంఖ్య సంవత్సరానికి 2.4 శాతం, 2014%-%2023 మధ్య మరణాలు సంవత్సరానికి 4.2 శాతం తగ్గాయి. దీని వెనుక ధూమపాన నియంత్రణ, స్క్రీనింగ్, చికిత్సల్లో వచ్చిన పురోగతి కారణం.

ధూమపానం వల్ల 85-90 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు వస్తున్నాయని తేలింది. 2023లో డబ్ల్యూహెచ్ఓ నివేదిక ప్రకారం, ప్రపంచంలో 125 కోట్ల మంది ధూమపానం చేస్తున్నారు, ముఖ్యంగా ఆసియా-పసిఫిక్ ప్రాంతాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉంది. ఇతరులు వదిలే సిగరెట్ పొగ (పక్కన ఉన్నవారి సిగరెట్ పొగ వల్ల కలిగే ప్రమాదకర ప్రభావం) వల్ల క్యాన్సర్ ప్రమాదం 20-30 శాతం పెరుగుతుందని 2024 లాన్సెట్ అధ్యయనాలు చెప్పాయి. వాయు కాలుష్యం, ముఖ్యంగా పిఎం2.5 అనే సూక్ష్మ కణాలు, ఆస్బెస్టాస్, రెడాన్ గ్యాస్, జన్యుపరమైన సమస్యలు (ఇజిఎఫ్ఆర్, కెఆర్ఏఎస్ జన్యు మార్పులు) కూడా క్యాన్సర్‌కు కారణాలు. 2025 చివరి నాటికి వాయు కాలుష్యం వల్ల 15 శాతం క్యాన్సర్ కేసులు వచ్చే అవకాశం ఉందని అంచనా. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను గుర్తించడంలో కొన్ని ముఖ్యమైన లక్షణాలను విస్మరించరాదు. నిరంతర తుమ్ము, రక్తంతో కూడిన ఉబ్బసం, శ్వాస సమస్యలు, గొంతు సద్దుమణగడం, అలసట, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. తొలిదశలో లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల నిర్లక్ష్యం చేయకూడదు.

లో డోస్ సీటీ స్కాన్ ద్వారా క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి మరణాలను 20-25 శాతం వరకు తగ్గించినట్లు నేషనల్ లంగ్ స్క్రీనింగ్ ట్రయల్ నివేదికలు తెలియజేస్తున్నాయి. బయోమార్కర్ టెస్టింగ్ (ఇజిఎఫ్ఆర్, ఏఎల్కె, ఆర్ఓఎస్1), లిక్విడ్ బయాప్సీలు తొలి నిర్ధారణకు విస్తృతంగా ఉపయోగంలో ఉన్నాయి. ముఖ్యంగా నాన్-స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ కేసులలో ఇవి ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. చికిత్సలో శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి విధానాలు ఉన్నాయి. ఈ చికిత్సలు వ్యాధి దశ, రోగి ఆరోగ్య స్థితిని బట్టి నిర్ణయించబడతాయి.

ఊపిరితిత్తుల క్యాన్సర్ బాధితులకు వైద్యపరంగా మాత్రమే కాకుండా మానసిక, ఆర్థిక, సామాజిక పరంగా కూడా పూర్తి స్థాయిలో సహాయం అందించడం అవసరం. ఈ రోజున క్యాన్సర్ బాధితులకు ధైర్యాన్ని నూరిపోసి, సమాచారాన్ని సమాజంలోకి తీసుకెళ్లి, ఆరోగ్య పరిశీలనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో జాగ్రత్తలు తీసుకునే ఆవశ్యకతను పెంచాలి. ధూమపానం, కాలుష్యం వంటి ప్రమాదకర పరిస్థితులపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం మనందరిని ఒక సందేశం ఇస్తోంది. ఆరోగ్యంగా శ్వాసించేందుకు మనమందరికీ హక్కు ఉంది. ధూమపానానికి దూరంగా ఉండటం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడటం, సమతుల ఆహారం తీసుకోవడం, వ్యాయామాన్ని భాగంగా చేసుకోవడం ద్వారా మన ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. జీవితాన్ని రక్షించే మార్గం అవగాహనతో మొదలవుతుంది. ఈ రోజు మనం ఒక ఆత్మపరిశీలన చేసుకుంటూ, ఒక బాధ్యతాయుత నిర్ణయం తీసుకుందాం. మన శ్వాసను, మన జీవనాన్ని రక్షించుకుందాం. శ్వాస .. మన జీవం. కాపాడుకుందాం.

**-మహమ్మద్ అక్బర్**
**జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక**
**మహబూబాబాద్**

## ప్రజాస్వామ్య విద్య కోసం.. ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం



గోల్వాల్కర్ తన రచనలైన We or Our Nationhood Defined (మనంలేదా మన జాతీయత నిర్వచనం) (1939) Bunch of Thoughts తెలుగులో "పాంచ జన్యం" పేరుతో అనువాదం చేయబడింది(1966) లలో "సాంస్కృతిక జాతీయత" అంటే హిందుత్వ జాతీయత అని, దానిలో కూడా కులవ్యవస్థే కీలకమని స్పష్టంగా పేర్కొన్నారు. అందుచేత 2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రపంచంలోనే అతిపెద్ద అత్యంత కాలం నడుస్తున్న ఫాసిస్టు సంస్థ అయిన ఆర్ఎస్ఎస్, తన రాజకీయ సాధనమైన బిజెపి ద్వారా విద్యను ఒక వ్యూహాత్మక భావజాల-రాజకీయ ఆయుధంగా మారుస్తూ, మెజార్టీరియనిజం ఆధారిత మనువాద హిందూ రాష్ట్రము దిశగా వేగంగా అడుగులు వేస్తోన్నది. ఈ దిశగా మొదటి చర్యగా, యూజీసీ, ఎన్సీఈఆర్టీ, నాక్, ఐసిఎచ్ఆర్ వంటి అగ్రస్థాయి విద్యా సంస్థలలో హిందుత్వ వాదుల్ని నియమించారు. అనంతరం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యావ్యవస్థ దాకా అన్నింటినీ మార్చేందుకు నూతన విద్యా విధానం రూపకల్పన చేశారు. ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలైన విద్యా భారతీ, శిక్షా సంస్కృతి ఉత్థాన్ న్యాస్, భారతీయ శిక్షణ మండల్, భారతీయ భాషా మండల్, స్వదేశీ జాగరణ మంచ్ మొదలైన సంస్థల సిఫార్సులతో పాటు, నీతి ఆయోగ్, సీఐఐ లాంటి ప్రో-కార్పొరేట్ థింక్ ట్యాంక్( నిర్దిష్ట సామాజిక, రాజకీయ ఆర్థిక సమస్యలు లేదా సమస్యలపై సలహాలు, సూచనలు ఆలోచనలను అందించడానికి నిపుణుల బృందం తో కూడుకొని ఉన్న కలిపి)ల సలహాలు కలిపి రూపుదిద్దుకుంది. ఎటువంటి పార్లమెంట్ చర్చ లేకుండా, 2020 జూలై 29న మోదీ క్యాబినెట్ దీనిని ఆమోదించింది. 1968, 1986 విద్యా విధానాల్లో ఉన్న లౌకికవాదం,



ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, శాస్త్రీయ ఆలోచన, ఫెడరలిజం వంటి విలువల్ని పూర్తిగా తొలగించి, విద్యను గోధూమీకరణ (సంఘపరచడం) కార్పొరేటీకరణ దిశగా మలిచారు. దీనికి అనుగుణంగా, పాఠ్యపుస్తకాల్లో మార్పులు, విద్యా సంస్థల మూల స్వభావంలో మార్పులు చేర్చే కార్యాచరణ కూడా NEPలో భాగమయ్యాయి.

ఈ NEP పరిణామాల నేపథ్యంలో, 2019లో మోదీ తిరిగి ప్రధానిగా వచ్చిన తరువాత, ఆర్ఎస్ఎస్ అనుబంధ విద్యా సంస్థలతో దేశవ్యాప్తంగా "ఎడ్యుకేషన్ కాంక్లేవ్ (విద్యా సమావేశం)"లను నిర్వహించడం ప్రారంభించింది. 2025 జూలై 25-28 మధ్య కొచ్చిలో జరిగిన నాలుగు రోజుల "జ్ఞాన సభ" కూడా ఇందులో భాగమే. ఇది "విద్యను భారతీయంగా మారుస్తాం" (అంటే హిందూత్వీకరణ) "వికసిత్ భారత్ కోసం విద్య" (అంటే కార్పొరేట్ విద్య) అనే రెండు లక్ష్యాలతో జరిగింది. ఇది ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా జరిగింది. ఇందులో ఆరంభ, ముగింపు సమావేశాల్లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో, కేరళ గవర్నర్‌తో పాటు వైస్ ఛాన్సలర్లు, విద్యా నిపుణులు, ఆర్ఎస్ఎస్ క్యాడర్ పాల్గొన్న కార్యక్రమంలో, "భారతదేశం" అనే పదం మాత్రమే ఉండాలని, "ఇండియా" అనే పదాన్ని భారత రాజ్యాంగం ఆర్టికల్ 1 నుండి తొలగించాలన్న దేశవ్యాప్త సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించాలని మోహన్ భగవత్ స్వయంగా ప్రకటించారు. 1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్ఎస్ఎస్ చేసిన ప్రయత్నాలు చరిత్రలో నమోదై ఉన్నాయి. కానీ ఇప్పుడు అదే లక్ష్యాన్ని ఒక్కసారిగా కాకుండా, 2014 తరువాత ఉన్నతస్థాయి రాజ్యాంగ సవరణలు, చట్ట, పరిపాలన మార్పుల ద్వారా ఆర్ఎస్ఎస్ కార్యరూపం దాల్చుతోంది. విద్యను ఈ లక్ష్యం నెరవేర్చేందుకు అత్యంత ప్రభావవంతమైన ఆయుధంగా మలుస్తోన్నది. ఉదాహరణకు, గోల్వాల్కర్ ముస్లింలను దేశ శత్రువులుగా లక్ష్యంగా చూపిన దిశగా, NEP ద్వారా భారతదేశ ముస్లింల పాలనలో ఉన్న చారిత్రక గౌరవకర సంప్రదాయాలను పూర్తిగా తొలగించి, చరిత్రను వక్రీకరించి రాశారు. దాని స్థానంలో బ్రాహ్మణీయ-మనువాద మూఢనమ్మకాలు, అసంభావిత శాస్త్రం, మూల్యాలను ప్రోత్సహిస్తున్నారు, ఇవన్నీ దళితులు, మహిళలు, ఆదివాసీలను హీనమైనదిగా చూడటమే లక్ష్యంగా ఉన్నాయి. రాజ్యాంగంలో నిర్దేశించిన ఎస్సీ/ఎస్టీ హక్కుల విషయంలో, NEPలో రెండు సందర్భాలు తప్ప సరిగ్గా ఎక్కడా ప్రస్తావన లేదు.

దీనితో పాటు, దేశంలోనే అతిపెద్ద విద్యా సంస్థ అయిన విద్యాభారతీ (1.2 కోట్ల మంది విద్యార్థులు, 12 వేల పాఠశాలలు) ఆధిపత్యం క్రింద, NEPలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ను ప్రవేశపెట్టారు. కార్పొరేట్లతో కలిసి విద్యా రంగాన్ని ప్రైవేటీకరిం చేందుకు ఉదాహరణగా, ఆదానీ సంస్థ ?2000 కోట్లను విద్యా PPP ప్రాజెక్టుల కోసం కేటాయించింది. ఈ విధానాన్ని మిలిటరీ రంగానికి కూడా విస్తరించి, దేశవ్యాప్తంగా 100 మిలిటరీ పాఠశాలలు ప్రారంభించారు, వీటిలో చాలా ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల అధీనంలో ఉన్నాయి. నాసిక్ లో 1937లో స్థాపించిన భోన్సాలా మిలిటరీ స్కూల్ ద్వారా విద్య రంగంలో ఆర్ఎస్ఎస్ మొదటి ప్రవేశం చేసింది.

ఈ కథనంలో NEPకు సంబంధించి లోతైన విశ్లేషణ ఇవ్వడం ఉద్దేశ్యం కాదు. కానీ ఈ సమ్మేళనాల రాజకీయ-భావజాల ఉద్దేశ్యాలను ప్రస్తావించడం ప్రధాన ఉద్దేశ్యం. "డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల"లో (ఉదాహరణకు ఉత్తరాఖండ్), ప్రభుత్వం నిధులతో నడిచే పాఠశాలల్లో కూడా గీతా పారాయణ, హిందూత్వ ఆచారాలు ప్రదర్శించబడుతున్నాయి. సంస్కృతానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించబడుతున్న సమయంలో, మాతృభాషల విద్య, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా హక్కులు కోల్పోతున్నాయి. ఎస్సీ/ఎస్టీ కోసం రాజ్యాంగం ఇచ్చిన హామీలు, ఆర్థిక వెసులుబాట్లు కూడా క్రమంగా తగ్గించబడుతున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట, సాధారణ విద్యను అనౌపచారికంగా మార్చి, కార్పొరేట్ కూలీలుగా విద్యార్థులను ఉపయోగించుకునే ప్రయత్నం జరుగుతోంది. బహుభాషా, బహుళ సంస్కృతీ, బహుళ జాతీయం, బహుళ మతాల కలగలుపు ఉన్న భారతదేశంలో హిందూత్వాన్ని ఏకఘటితంగా రుద్దే ప్రయత్నాలు పూర్ణ ఉత్సాహంతో జరుగుతున్నాయి. అందుకే, లౌకిక, ప్రజాస్వామ్య, శాస్త్రీయ, ప్రజావాద విద్య కోసం పోరాటం ు రాబోయే రోజుల్లో ఆర్ఎస్ఎస్ ఫాసిజం పట్ల విశాలమైన, దీర్ఘకాలికమైన, అంతరాంతర పోరాటంలో భాగంగా మారాలి.

**పిజే జేమ్స్, ప్రధాన కార్యదర్శి ,సిపిఐ (ఎమ్.ఎల్) స్టార్.**
**తెలుగు స్వేచ్ఛానుసారణ: కొల్లిపర వెంకటేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యులు, సిపిఐ(ఎమ్.ఎల్)రెడ్ స్టార్**
**9392325652 .**

## పల్లెల పూల పండుగకు రాజకీయ రంగు

*బతుకమ్మ పేర్చిన బతుకు కథలు,*
*పూల పరిమళాల్లో ఇమిగిన*
*పాటలు ఆడబిడ్డల ఆశల వ్రేళ్ళు*
*వీటిలో,*
*ఆత్మల గీతాలు గాలి వీచిన చోట.*

*కొండ చిలుకలై చప్పట్లు చిమ్మి,*
*కవితలై గొంతుల్లోకి లయమై,*
*పల్లె మట్టిలో పుట్టిన పండుగలు*
*పాలాభిషేకాల పల్లకిలా మారినా?*

*పదునైన స్పీకర్ల సడన్ శబ్దం,*
*డీజే మిక్సర్లలో మూర్తుల శోభా,*
*పండుగ దృక్పథం పక్కదారి పట్టి,*
*బుక్ రికార్డుల బెదిరింపే*
*మిగిలిందా?*

*బోనాల భక్తి బహిరంగ ప్రదర్శన,*
*జోగినమ్మ నోటి మాటలకి*
*రాజహామీ,*
*రక్తమున్నా.. లేకున్నా.. కావాలని*
*భవిష్య వాణి,*
*మూఢంకి మూల్యం పెడితే -*
*మేధస్సెక్కడ?*

*ఆచారాలు నిష్కల్మషంగా*
*అనుభవాలుగా అభివృద్ధి*
*చెందాలి.*
*ప్రభుత్వ జోక్యంతో కాదు*
*ప్రజల అనుభవాలదే నిజమైన*
*శక్తి.*


*పండుగలకూ పరిమితులున్నాయి,*
*పూజలకూ పరిపాటులున్నాయి,*
*పాలనా యంత్రాంగం*
*పాలపంగలు తీయక,*
*పౌరుల విశ్వాసాల్లో రాజకీయపు*
*రంగు పెట్టక.*

*సాంస్కృతిక పల్లకిల్లో ప్రయాణం*
*సాగాలి,*
*కానీ... పల్లకీకి పట్టాలు ప్రజల*
*నుంచే వేయాలి.*
*ప్రభుత్వం మార్గదర్శిగా నిలవాలి,*
*కాని... జాతి ఆత్మను*
*ఆదేశించకూడదు.*


*- షహనాజ్*

## జీవితం సఫలం కావాలంటే

భక్తి



ప్రస్తుత కాలంలో మనిషి తనను తాను ఒక భిన్నమైన, ప్రత్యేకమైన ప్రాణిలా భావించుకుంటున్నాడు. తన దగ్గర ఎంతో సాంకేతికత ఉన్నదనీ, ఒకప్పుడు లేని ఎన్నో ఉపకరణాలు ఉన్నాయనీ గర్వపడుతున్నాడు. ఎక్కువ సమయం స్మార్ట్ ఫోన్‌తోనే గడుపుతున్నాడు. అదో అద్భుతమైన సాంకేతికత అని అనుకుంటున్నాడు. కానీ ఆ సాంకేతికతను ఎందుకు తయారు చేశారో ఎప్పుడైనా ఆలోచించారా? వాటిని కంపెనీలు తయారు చేస్తున్నది మానవ శ్రేయస్సు కోసం కాదు, స్వలాభం కోసం. మనకు సదుపాయాలు కల్పిస్తున్నందుకు డబ్బు తీసుకుంటున్నారు. సిమ్ కార్డు లేనిదే ఫోన్ పని చెయ్యదు. పైగా రీఛార్జి చేసుకుంటూ ఉండాలి. అలాగే ఫోన్ ఛార్జింగ్ ఎంత ఉందో ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. ఎవరైతే ఎక్కువగా ఫోన్ వాడుతూ ఉంటారో వాళ్ళు తమతో పవర్ బ్యాంక్ మోస్తూ ఉంటారు. ఫోన్‌లో ఛార్జింగ్ తక్కువగా ఉందని తెలిసిన వెంటనే ఛార్జింగ్ పెడతారు. కొత్త ఫోన్ కొనడానికి వెళుతున్నప్పుడు అది మనకు ఎంతో మేలు చేస్తుందనే ఆశతో ఉంటాం. కానీ కొన్న తరువాత ఎప్పుడూ దాని గురించే ఆలోచించే పరిస్థితి ఏర్పడుతుంది. ఎక్కడికైనా వెళ్ళేముందు... అక్కడ ఛార్జింగ్ చేసుకొనే అవకాశం ఉందో లేదో ఆలోచిస్తారు. ఈ విధంగా పొద్దున లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకూ ఫోన్ గురించే ఆందోళన చెందేవారు చాలామంది ఉన్నారు. తనను సతమతం చేసే ఆలోచనల నుంచి కాపాడుకోవడానికి ఏ సాంకేతికతను వ్యక్తులు ఉపయోగించాలనుకుంటారో... ఆ సాంకేతికతే వారికి మరిన్ని ఆలోచనలు కలిగిస్తూ ఉంటుంది. మరి ఎప్పుడూ ఆలోచనలోనే మునిగి ఉండే మనిషికి అసలైన ఆనందానుభూతి ఎలా లభిస్తుంది? మనమందరం మన జీవితాల్లో ఆనందాన్వేషణలో ఉన్నాం. కానీ చింతలు, చికాకులతో సతమతం అవుతున్నంతకాలం ఆనందానుభూతి పొందలేమనేది గ్రహించాలి. ఈ ప్రపంచంలో ఎన్నో విషయాల మీద వితండవాదాలు జరుగుతూ ఉంటాయి. కానీ సాధువులు, మహాత్ములు అన్ని విషయాలనూ ఎప్పుడో చెప్పేశారు. రాయాల్సినవన్నీ ఇంతకుముందే రాశారు. 'ఆత్మానందం లేక మానవుడు, కాశీ మధురలు తిరిగేను - కస్తూరి మృగం తన నాభిలోనే ఉన్న కస్తూరికోసం వనమెల్లా తిరిగినట్టు...' ఇది విన్న ప్రతిసారీ నవ్వొస్తూ ఉంటుంది. ఇలాంటి మంచి విషయాలు మనిషి బుర్రకు ఎందుకు ఎక్కవు? వాటిని అమలు చేయడానికి మనిషి ఎందుకు ప్రయత్నించడం లేదు? వేద వ్యాసుడి లాంటి మహా ఋషులు రచనలు చేయడానికి కారణం ఏమిటి? వాటిని చదవడానికో, గుర్తు పెచ్చుకోవడానికో కాదు... పుస్తకాల్లో ఉన్న విషయాలను గుర్తు పెట్టుకున్నంత మాత్రాన జీవితం సఫలం కాదు. వాటిని ఆచరించాలి. అన్నిటికన్న ముఖ్యంగా మీలో ఉన్న ఆ దివ్య శక్తితో అనుబంధం ఏర్పరచుకోండి. తద్వారా మీ జీవితం సఫలం అవుతుంది.



# బూత్ లెవల్ అధికారుల పారితోషికాన్ని డబుల్ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

**బీహార్-నవభూమి:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల కు ముందు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలు గౌరవభృతి ని సవరించింది. 2015 తర్వాత ఈసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలను సవరించడం ఇదే తొలిసారి. తాజా




సవరణ ప్రకారం బూత్ లెవల్ అధికారుల పారితోషికాన్ని ఈసీ ఏకంగా రెండింతలు చేసింది. 2015 నుంచి ఇప్పటివరకు బూత్ లెవల్ అధికారులకు పారితోషికంగా రూ.6 వేలు ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.12 వేలు చేసింది.
అదేవిధంగా ఓటర్ల జాబితాను సరిచూసినందుకు బీఎల్‌వోలకు గతంలో రూ.1000 ఇన్సెంటివ్‌గా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ ఇన్సెంటివ్‌ను రూ.2 వేలకు పెంచారు. ఇక బీఎల్‌వో సూపర్‌వైజర్లకు గతంలో రూ.12 వేలు పారితోషికంగా ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.18 వేలు చేశారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కు గతంలో ఎలాంటి గౌరవభృతి ఇచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు ఈఆర్‌వోలకు రూ.25 వేలు, ఏఈఆర్‌వోలకు రూ.30 వేలు గౌరవభృతి ఇవ్వనున్నారు.అదేవిధంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో జరిగిన ఓటర్ల జాబితా అత్యవసర సవరణ కోసం పనిచేసిన బూత్ లెవల్ అధికారులకు కూడా ఎన్నికల సంఘం రూ.6 వేలు ప్రత్యేక ఇన్సెంటివ్‌గా ప్రకటించింది.

## ఇండిగో విమానంలో చెంప దెబ్బ...



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల కాలంలో విమాన ప్రయాణాల్లో భయాందోళనలు కలిగిస్తున్న పలు ఘటనలకు తోడు తాజాగా ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... విమానంలో తనతోపాటు ప్రయాణిస్తున్న మరో వ్యక్తిపై చేయి చేసుకున్నాడు ఒక ప్రయాణికుడు. ఈ సమయంలో అతడిపై గట్టిగా చెంపపై కొట్టడంతో అతడు తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. దీంతో విమానంలో ఒక్కసారిగా గందరగోళం ఏర్పడింది. అవును... తాజాగా ఇండిగో విమానంలో గందరగటళం సృష్టించాడో ప్రయాణికుడు. ఇందులో భాగంగా... ముంబయి నుంచి కోల్ కతా వెళ్తున్న విమానంలో తనతోపాటు ప్రయాణిస్తున్న మరో వ్యక్తిపై చేయి చేసుకున్నాడు ఓ వ్యక్తి. దీంతో విమానంలో ఒక్కసారిగా గందరగోళం తలెత్తింది. దీంతో ఇతర ప్రయాణికులు అతడిని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఎందుకు కొట్టారని నిలదీశారు. ట్రంప్ ను ఛాలెంజ్ చేసిన అమెరికా 'ఏఐ'లు అయితే... 'అతడి వల్ల నాకు సమస్యగా ఉంది.. అందుకే కొట్టాను ' అని అతడు చెప్పడం గమనార్హం. ఈ సమయంలో... సమస్య ఎదురైతే సిబ్బందికి చెప్పాలి కానీ.. చేయి చేసుకుంటారా? అంటూ మరో వ్యక్తి ప్రశ్నించారు. దీంతో... కోల్ కతా ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ కాగానే నిందితుడిని పోలీసులకు అప్పగించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే ఈ ఫుటేజీని షేర్ చేసి ఎయిర్ లైన్స్ ప్రతిస్పందనను ప్రశ్నించారు. ఇందులో భాగంగా... నిందితుడైన ప్రయాణికుడిపై ఎయిర్ లైన్స్ ఎలాంటి చర్య తీసుకుంది? అతన్ని ఎందుకు దించేసి నో ఫ్లై లిస్ట్ లో పెట్టలేదు? అని అడిగారు. ఈ సందర్భంగా ఇండిగో స్పందించింది. తమ విమానాలలో ఒకదానిలో భౌతిక ఘర్షణకు సంబంధించిన సంఘటన గురించి తెలిసిందని.. ఇటువంటి వికృత ప్రవర్తన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని.. తమ ప్రయాణీకులు, సిబ్బంది భద్రత, గౌరవం విషయంలో రాజీ పడేది లేదని.. వాటికి భంగం కలిగించే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపింది.

## ఈ ఊళ్లో పాలు ఎవరికైనా ఫ్రీగా పోసేస్తారు.. డబ్బులు తీసుకోరు

**న్యూఢిల్లీ-నవభూమి:** కాలం మారిం ది. మనుషుల మధ్య సంబంధాలు అన్నీ కూడా ఆర్థికంగా మారిపోయిన దుస్థితి. గతంలో గ్రామాల్లో కొన్ని పనులకు డబ్బులు ఆశించేవారు కాదు. తమ మధ్య ఉన్న అనుబంధానికి గుర్తుగా డబ్బు కంటే కూడా వారి అవసరానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ.. చేసిన కొన్ని పనులకు డబ్బులు ఆశించేవారు కాదు. గడిచిన నలభై ఏళ్లలో ఈ పరిస్థితుల్లో చాలానే మార్పులు చోటు చేసుకున్నాయి. నగరాలు.. పట్టణాల్లో మాదిరే గ్రామాల్లోనూ ప్రతి పనికి డబ్బులు వసూలు చేసే కార్యక్రమం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ఇలాంటి వేళ..



మిగిలిన గ్రామాలకు భిన్నంగా ఏపీలోని ఒక గ్రామానికి సంబంధించిన ఒక అంశం అందరిని ఆకర్షిస్తోంది. ఈ గ్రామంలోని వారు మాత్రమేకాదు.. కొత్తగా ఆ ఊరికి వచ్చిన వారికి సైతం పాలు ఫ్రీగా పోయటం ఒక సంప్రదాయం. దీని వెనుక ఆసక్తికర కథనాన్ని చెబుతున్నారు.సాధారణంగా ఊరు ఏదైనా.. పాడిరైతులు పాలు పోస్తూ ఆదాయాన్ని పొందుతుంటారు. కానీ.. ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండల పరిధిలో ఉన్న చిల్లవారిపల్లి మాత్రం భిన్నం. ఇక్కడ ఉండే 400 కుటుంబాల్లో పలువురికి ఆవులు.. గేదెలు ఉన్నాయి. మొత్తం వీటి సంఖ్య 315గా చెబుతారు. వీటి నుంచి రోజూ 400 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుంటుంది. అయితే.. ఈ ఊళ్లో ఒక సంప్రదాయం ఉంది. దీని ప్రకారం ఊళ్లో వారికే కాదు.. బయట ఊళ్ల వారికైనా సరే పాలుపోస్తారు కానీ.. డబ్బులు తీసుకోరు.ఎందుకిలా? అంటే దానికో ఆసక్తికర కథనాన్ని చెబుతారు. సుమారు 400 ఏళ్ల క్రితం చతమ ఊరికి గ్రామ ఇలవేల్పు అయిన శ్రీకాటి కోటేశ్వరుడు పాలకావిడితో ఊరికి వచ్చారని..ఆయన ప్రతిరూపమే పాలుగా ఇక్కడి ప్రజలు బలంగా విశ్వసిస్తారు. అందుకే.. ఈ ఊళ్లో పాలు ఉచితంగా పోయటం పూర్వం నుంచి అనవాయితీగా వస్తోంది. ఇప్పటికి ఆ సంప్రదాయాన్ని వారు పాటిస్తూ ఉండటం విశేషం. ఊళ్లో వారికి మాత్రమేకాదు.. వేరే ఊరి వాళ్లకు సైతం పాలు ఉచితంగా పోయటానికి తాము సిద్ధమని చెబుతారు. ఇప్పుడున్న వాణిజ్య ప్రపంచంలో ఇలాంటి ఊరు.. ఆ ఊళ్లో ప్రజలు ఇస్పెషల్ అని చెప్పక తప్పదు.

## ఆకస్మిక వరదలకు కూలిన కాఫర్‌డ్యామ్..

### కొట్టుకుపోయిన వాహనాలు.. షాకింగ్ దృశ్యాలు

**న్యూఢిల్లీ-నవభూమి:** హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ వర్షాలకు పలు చోట్ల ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. తాజాగా కులు జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో జిల్లాలోని మలానా-1 జలవిద్యుత్ ప్రాజెక్టు లో భాగమైన కాఫర్‌డ్యామ్ఒక్కసారిగా కూలిపోయింది.ఆనకట్టు సమీపంలో ఉన్న భారీ యంత్రాలు, వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి .హైడ్రా క్రేన్, డంపర్ ట్రక్, రాక్ బ్రేకర్, క్యాంపర్ వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఇందుకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఆకస్మిక వరదలకు పార్వతి నది నీటి మట్టం పెరిగింది. దీంతో నదీ పరివాహ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



# ప్రభుత్వ పథకాల్లో ఆ ముఖ్యమంత్రుల ఫొటోలు అస్సలే పెట్టొద్దు..: హైకోర్టు




**చెన్నై- నవభూమి:** ప్రభుత్వ పథకాలకు నాయకుల పేర్లను పెట్టే సంప్రదాయంపై మద్రాస్ హైకోర్టు ఒక సంచలన తీర్పును వెలువరించింది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ పేరుతో నడుస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రచార కార్యక్రమాల్లో ఆయన పేరు, ఫోటోలతో పా మాజీ సీఎం కరుణానిధి ఫొటోలు వాడటంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజాధనంతో నడిచే పథకాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని.. ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిగత ప్రచారం కోసం వాటిని ఉపయోగించకూడదని స్పష్టం చేసింది. ఈ తీర్పు తమిళనాడు రాజకీయాలలో ఒక కొత్త చర్చకు దారి తీసింది.అన్నాడీఎంకే ఎంపీ సి.వి. షణ్ముగం దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. షణ్ముగం తన పిటిషన్‌లో.. 'ఉంగలుడన్ స్టాలిన్' వంటి పథకాలకు మాజీ సీం కరుణానిధి, ప్రస్తుత ముఖ్యమంత్రి పేరును వాడటం, ప్రచార సామగ్రిలో ఆయన ఫోటోలను ప్రచురించడం ద్వారా అధికార పార్టీ అనవసరమైన రాజకీయ లబ్ధి పొందుతోందని ఆరోపించారు. ఇది సుప్రీంకోర్టు ఆదేశాలకు, 'ప్రభుత్వ ప్రకటనల (కంటెంట్ నియంత్రణ) మార్గదర్శకాలు, 2014'కు విరుద్ధమని ఆయన కోర్టుకు తెలియజేశారు.అయితే తమిళనాడు ప్రభుత్వం తరపున వాదించిన సీనియర్ న్యాయవాది పి. విల్సన్ ఈ పిటిషన్‌ను రాజకీయ ప్రేరేపితమైనదిగా కొట్టిపారేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరుతో 'నమో', మాజీ ముఖ్యమంత్రి జయలలిత పేరుతో 'అమ్మ' వంటి పథకాలు ఉన్నప్పుడు.. ముఖ్యమంత్రి స్టాలిన్, మాజీ సీఎం కరుణానిధి పేరును వాడటం తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఇది ఒక సాధారణ సంప్రదాయమని వాదించారు. ఇరువైపులా వాదనలు వినన హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎం.ఎం శ్రీవాస్తవ, జస్టిస్ సందర్ మోహన్‌లతో కూడిన ధర్మాసనం షాకింగ్ తీర్పును ఇచ్చింది.

**ముఖ్యమంత్రివి ఓకే.. మాజీలవే వద్దు..!**

ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి ఫోటో ఉపయోగంచవచ్చని.. పార్టీ సైద్ధాంతిక నేతలు, మాజీ ముఖ్యమంత్రులు, జీవించి ఉన్న నేతల ఫొటోలు ఉపయోగించడం సుప్రీం కోర్టుకు వ్యతిరేకం అని పేర్కొంది. ముఖ్యంగా అధికార పార్టీ పేరు, గుర్తు ఉపయోగించడం సుప్రీం కోర్టు, ఎన్నికల కమిషన్ ఉత్తర్వులకు విరుద్ధం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించనున్న, అమల్లో ఉన్న పథకాలపై ప్రకటనల్లో రాజకీయ నేతల పేరు, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలు ఉపయోగించకూడదని పేర్కొన్నారు. అనంతరం విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేశారు.
అంతేకాకుండా మద్రాస్ హైకోర్టు ఈ విషయంలో స్పష్టతనిస్తూ.. తాము సంక్షేమ పథకాల అమలును అడ్డుకోవడం లేదని, కేవలం వాటికి పెట్టే పేర్లు, ప్రచార పద్ధతులపై మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని పేర్కొంది. ప్రజల డబ్బుతో నడిచే పథకాలు నిష్పక్షపాతంగా ఉండాలని, వాటిని ఏ రాజకీయ నాయకుడి పేరుతోనూ ముడి పెట్టకూడదని ఆదేశించింది. ముఖ్యంగా జీవించి ఉన్న వ్యక్తుల పేర్లు, ఫొటోలు ప్రచారంలో వాడటం తగదని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టే విషయంలో ఒక మార్గదర్శకంగా మారనుంది.

# భారత దేశానిది డెడ్ ఎకానమీయా?.. అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లు చెబుతున్న సమాధానాలివే..!



**వాషింగ్టన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశంలో రాజకీయంగా చర్చకు దారితీస్తున్నాయి. భారత ఆర్థిత వ్యవస్థ పూర్తిగా పతనం అయిందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి సమయంలోనే అనేక మంది నిపుణులు స్పందిస్తూ.. భారత ఎకానమీ చాలా గట్టిదని చెబుతున్నారు. కానీ అమెరికన్లు మాత్రం ట్రంప్ మాటనే మళ్లీ మళ్లీ చెబుతుండగా.. తాజాగా ఆ దేశానికి చెందిన ఐదు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ఇదే ప్రశ్న అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. మరి అవేం చెప్పాయో మనం ఇప్పుడు తెలుసుకుందామా..?ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై "భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందా?" అనే ప్రశ్నను ఐదు ఏఐ ప్లాట్‌ఫారమ్‌లకు పంపించగా.. అవి ఈ విధంగా స్పందించాయి. ముఖ్యంగా చాట్‌జీపీటీ .. భారత ఆర్థిక వ్యవస్థ పతనం కాలేదని.. అది ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదని చెప్పింది. అలాగే గ్రోక్ . లేదు భారత్‌ది డెడ్ ఎకానమీ కాదని పేర్కొంది. అంతటితో ఆగకుండా ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని వివరించింది.ఇక మెటా ఏఐ స్పందిస్తూ.. భారత ఆర్థిక వ్యవస్థ చనిపోలేదని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉందని వెల్లడించింది. అలాగే జెమిని . భారత ఆర్థిక వ్యవస్థ బలంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేసింది. ఇక కోపైలట్ .. భారత ఆర్థిక వ్యవస్థ "చనిపోయిన ఆర్థిక వ్యవస్థకు ఏ మాత్రం దగ్గరగా లేదని, దీనికి సరిగ్గా వ్యతిరేకంగా ఉంది" అని బదులిచ్చింది.రష్యాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం, ముఖ్యంగా చమురు కొనుగోలు చేయడంపై అమెరికా చాలా కోపంగా ఉంది. ఈ కోపంతోనే భారత్‌పై 25 శాతం సుంకాలు సహా పలు పెనాల్టీలు విధిస్తున్నట్లు ప్రకటించి ఇప్పటికే దాన్ని అమలు చేశారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆయన భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రష్యా-భారత్ ఎలాంటి ఒప్పందాలు చేసుకుని, వ్యాపారం చేసుకున్నా తనకేమీ సంబంధం లేదంటూనే.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇండియా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని వివరించింది.భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది రాబోయే కొద్ది సంవత్సరాలలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్ వ్యాఖ్యలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## ప్రతి 'అసెంబ్లీ' నుంచి 20 నుంచి 30 వేల ఓట్లు మాయం : తేజస్వి యాదవ్



**బీహార్-నవభూమి:** బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అత్యవసరంగా ఓటర్ల జాబితాను సవరించింది. ఈ సవరించిన జాబితాను శుక్రవారం విడుదల చేసింది. ఈ క్రమంలో కొత్త జాబితాను చూస్తే పాత జాబితాలో ఉన్న ఓట్లను పెద్ద సంఖ్యలో తొలగించినట్లు తెలుస్తోందని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ ఆరోపించారు.దాదాపుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 20 నుంచి 30 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించారని తేజస్వి చెప్పారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఓట్లు మాయమయ్యాయని తెలిపారు. ఈ సంఖ్య బీహార్ మొత్తం ఓటర్లలో 8.5 శాతమని అన్నారు. ఎన్నికల సంఘం సవరించిన ఓటర్ల జాబితాకు సంబంధించి ఎప్పుడు ప్రకటన చేసినా చాలామంది ఓటర్లు ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని, చాలామంది ఓటర్లు మరణించారని, చాలామంది దొంగపేరుతో ఓట్లను పొందారని తెలిపేదని తేజస్వి గుర్తుచేశారు.కానీ ఈసారి మాత్రం ఈసీ తెలివిగా వ్యవహరించిందని అన్నారు. తొలగించిన ఓటర్ల అడ్రస్‌లుగానీ, బూత్ నెంబర్లు గానీ, ఎపిక్ (%జూ×జ%) నెంబర్లను గానీ వెల్లడించలేదని చెప్పారు. దాంతో పాత ఓటర్ల జాబితా నుంచి ఎవరి ఓట్లను తొలగించారనేది గుర్తించడానికి వీల్లేకుండా పోయిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఇటీవల బీహార్‌లో ఓటర్ల జాబితాను అత్యవసరంగా సవరించింది. అయితే ఈ సవరణపై ఆర్జేడీ సహా విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.అత్యవసర సవరణ పేరు బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆరోపిస్తున్నాయి. పార్లమెంట్ ఉభయసభల్లో కూడా బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దాంతో 10 రోజులపాటు ఉభయసభల కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. సోమవారం ఉదయం 11 గంటలకు పార్లమెంట్ మాన్సూన్ సెషన్‌లో 11వ రోజు సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

## బాత్రూమ్‌లో జారిపడ్డ మంత్రి..

### బ్రెయిన్ ఇంజూరీతో ఆస్పత్రిలో చేరిక..

### పరిస్థితి విషమం



**జార్కండ్-నవభూమి:** జార్కండ్ మంత్రి ఒకరు ప్రమాదవశాత్తూ బాత్రూమ్ లో జారి పడ్డారు. దీంతో బ్రెయిన్ ఇంజూరీ (తో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం మంత్రి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. జార్కండ్ విద్యాశాఖ మంత్రి రాందాస్ సోరెన్ .. శనివారం ఉదయం తన ఇంట్లోని బాత్రూమ్‌లో జారిపడ్డారు. దీంతో తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు మంత్రిని హుటాహుటిన జంషెడ్‌పూర్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మంత్రి మెదడులో రక్తం గట్టకట్టినట్లు వైద్యులు గుర్తించారు. ఈ మేరకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన్ని ఢిల్లీ ఆస్పత్రికి తరలించినట్లు జార?ండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ తెలిపారు.మరోవైపు రాందాస్ సోరెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి అర్జున్ ముండా తెలిపారు. సోరెన్‌ను హెలికాప్టర్ ద్వారా ఢిల్లీ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఢిల్లీ అపోలో డైరెక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. మంత్రి ఆస్పత్రికి చేరుకున్న వెంటనే చికిత్స ప్రారంభిస్తారని జంషెడ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

## నైట్ పార్టీలకు వెళ్తే గ్యాంగ్‌రేప్ జరగొచ్చు.. ట్రాఫిక్ పోలీసుల పోస్టర్లపై విమర్శలు

**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్(లోని అహ్మదాబాద్ ట్రాఫిక్ పోలీసులు భద్రతలో భాగంగా సిటీలో పెట్టిన పోస్టర్లు వివాదానికి దారి తీశాయి. ఇంట్లోనే ఉంటే, అత్యాచారాలు జరగవని వెలసిన పోస్టర్లపై విమర్శలు వస్తున్నాయి. సిటీలోని కొన్ని ప్రాంతాల్లో ఆ పోస్టర్లను పెట్టారు. దీంతో గుజరాత్ మహిళ భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అర్థరాత్రి పార్టీలకు హాజరుకావొద్దు అని, ఒకవేళ పార్టీలకు వెళ్తే అత్యాచారం లేక గ్యాంగ్ రేప్ జరిగే అవకాశాలు ఉన్నట్లు పోస్టర్లలో రాశారు. చీకటి, నిర్జన ప్రదేశానికి స్నేహితుడితో వెళ్లవద్దు

# బీజేపీ అధ్యక్షుడిగా యోగి?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇపుడు ఎక్కడ చూసినా యోగీ ఆదిత్యనాథ్ పేరు మారుమోగుతోంది. బీజేపీకి ఆయన ఆశాకిరణంగా కనిపిస్తున్నారు అని అంటున్నారు. మీడియాకు పెద్దగా రాని యోగి ఇపుడు మీడియాలో తెగ నలుగుతున్నారు. ఇదంతా ఎందుకు ఏమిటి అన్నదే చాలా ఆసక్తిని కలిగిస్తోంది. మోడీ ప్రధానిగా ఉండగానే యోగీ పేరు వారసుడిగా తెర పైకి వస్తోంది. మోడీ చేతిలో ఇంకా నాలుగేళ్ళ పాటు అధికారం ఉంది. మరి యోగీని జాతీయ రాజకీయాల్లోకి ఎపుడు తీసుకుని వస్తారు అంటే దానికే ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహ రచన సాగుతోంది అని అంటున్నారు.బీజేపీ అధ్యక్ష పీఠంపైన : బీజేపీ అధ్యక్ష పీఠాన్ని ఎందరో ఉద్ధండులు అధిరోహించారు. వాజ్ పేయ్ అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి వారు పార్టీ సారధ్యాన్ని నిర్వహించారు. ఇపుడు జాతీయ అధ్యక్ష పీఠం అయితే కొత్త నేత కోసం ఎదురుచూస్తోంది. జేపీ నడ్డా కాలపరిమితి ముగిసిపోయింది అయినా ఆయనే కంటిన్యూ అవుతున్నారు. మరి కొత్త సారధిగా ఎవరు వస్తారు అన్న దాని మీద చర్చ అయితే తీవ్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో యోగీ పేరు ఈ కీలక పదవి విషయంలో వినిపించడం విశేషం.. చంద్రబాబు ప్రభుత్వ కీలక నిర్ణయం బీజేపీ ఆర్ఎస్ఎస్ మధ్య గ్యాప్ : ఆర్ఎస్ఎస్ మాతృ సంస్థ. బీజేపీ నేతలు అంతా దాదాపుగా అందులో నుంచి వచ్చిన వారే ఉంటారు.అలాంటి ఆర్ఎస్ఎస్ బీజేపీలకు మధ్య గ్యాప్ ఉందా అంటే జరుగుతున్న పరిణామాలు అలాగే ఉన్నాయని అంటున్నారు. మరో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ బీజేపీల మధ్య విభేదాలు అంటూ వస్తున్న వార్తలు అయితే బీజేపీని కలవరపెడుతున్నాయి. ఇక ఆర్ఎస్ఎస్ కి మోడీని దింపేయాలని ఉందని కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. నిజంగా మోడీకి ఆర్ఎస్ఎస్ కి మధ్య అంత అంతరం ఎందుకు ఏర్పడింది అన్నది మరో చర్చగా ఉంది. ఈ మధ్యనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవంత్ ఒక సంచలన ప్రకటన చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి హుందాగా తప్పుకోవాలని ఆయన అందులో సూచించారు. మోడీకి చూస్తే సెప్టెంబర్ తో 75 ఏళ్ళు పూర్తి అవుతాయి. దాంతో ఆయన మీదనే గురి పెట్టి మరీ ఈ తరహా ప్రకటన చేసి ఉంటారా అన్న చర్చ సాగుతోంది. ఇక 75 ఏళ్ళకు రాజకీయాలకు దూరం అన్న నిబంధన గతంలో బీజేపీలో పెట్టి పెద్ద నాయకులు చాలా మందిని పక్కన పెట్టేశారు. మోడీ వచ్చిన తరువాతనే అది జరిగింది. మరి బీజేపీలో నిబంధనలు అన్నీ అందరికీ సమానంగానే ఉండాలని ఆర్ఎస్ఎస్ అంటోంది అని చెబుతున్నారు. ఇంకో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ కి కేంద్ర మంత్రిగా ఉన్న అమిత్ షాకి కూడా పడటం లేదు అన్న వార్తలు వినవస్తున్నాయి. కేంద్రంలో మోడీ ప్రధానిగా ఉన్నా ప్రభుత్వంలో అసలైన చక్రం తిప్పుతోంది అంతా అమిత్ షాయే అన్నది కూడా ప్రచారంలో ఉంది. ఇక పార్టీ సైతం అమిత్ షా నియంత్రణలోనే చాలా ఏళ్ళుగా ఉంది ఈ విధంగా అత్యంత శక్తిమంతుడుగా అమిత్ షా కాషాయ దళంలో ఉన్నారు అయితే బీజేపీ సిద్ధాంతాల ప్రకారం చూస్తే వ్యక్తులు ఎపుడూ బలవంతులుగా ఉండరు, వ్యవస్థ మాత్రమే బలంగా ఉంటుంది. దానికి భిన్నంగా బీజేపీ పోకడలు సాగడంతోనే అమిత్ షాతోనూ ఆర్ఎస్ఎస్ కి పడడం లేదని అంటున్నారు. ఢిల్లీ సీఎం దగ్గర మొదలు : ఢ్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాకు చాన్స్ వచ్చింది. అది ఎలా అంటే ఆర్ఎస్ఎస్ వల్లనే అని అంటున్నారు. నిజానికి ఈ కీలక పదవి విషయంలో మోడీ అమిత్ షా ఆలోచనలు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు బీజేపీలో ఉన్న వారిలో ఒకరిని ఎంపిక చేయాలని మోడీ అమిత్ షా చూస్తే ఆర్ఎస్ఎస్ చక్రం తిప్పి రేఖా గుప్తాకు దక్కేలా చూసింది. అది ఒక ఎపిసోడ్ మోడీ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ గా సాగింది అని అంటున్నారు బీజేపీ పీఠం పైన చిక్కుముడి : బీజేపీ జాతీయ అధ్యక్ష పీఠం మీద ఎవరిని కూర్చోబెట్టాలి అన్న దాని మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అయితే సంఘ్ నుంచి వచ్చిన వారికే ఇవ్వాలని అంటోంది. బీజేపీ పెద్దలైన మోడీ అమిత్ షా మదిలో వేరే పేర్లు ఉన్నాయట. ఒక మహిళను తెచ్చి ఆ పదవిలో కూర్చోబెడితే సంఘ్ ని ఆ విధంగా నియంత్రించగలమని మోడీ షా వ్యూహరచన చేస్తున్నారు అని అంటున్నారు. అయితే ఇపుడు మరో ప్రచారం వెలుగు చూస్తోంది. యూపీ వంటి దేశానికి గుండెకాయ లాంటి పెద్ద స్టేట్ కి సీఎం గా ఉన్న యోగీని తప్పించాలని చాలా కాలంగా మోడీ షాలు చూస్తున్నారు అని ప్రచారంలో ఉంది ఇపుడు ఆయననే ఏకంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని చేయడం ద్వారా ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ప్లాన్ అమలు చేయాలని చూస్తున్నారుట. ఆర్ఎస్ఎస్ వ్యక్తి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అన్న సంఘ్ మాట నెగ్గించినట్లు అవుతుంది అలాగే యూపీ సీఎం పదవి నుంచి యోగీని తప్పించినట్లు అవుతుందని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. మరి ఈ ప్రచారం కనుక నిజమైతే మాత్రం యోగీ యూపీకి టాటా చెప్పేయాల్సిందే.

# బీహారీ బాబు నితీష్‌కి చెక్ పెడుతున్న బీజేపీ ?

**బీహార్-నవభూమి:** బీహార్ లో నితీష్ కుమార్ ముఖ్యమంత్రిత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందా అంటే ఆ సంగతి కొద్ది నెలలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు చెప్పాలి. అయితే దాని కంటే ముందు బీజేపీయే నితీష్ ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా తప్పించేందుకు వ్యూహరచన చేస్తోంది అని అంటున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయని చెబుతున్నారు నితీష్ కుమార్ ఏకంగా పాతికేళ్ళుగా బీహార్ పీఠం మీద ముఖ్యమంత్రిగా పాతుకుని పోయారు. దాంతో జనాలలో కొత్త ఆలోచనలు వస్తున్నాయని తాజా సర్వే నివేదికలు వెల్లడిస్తున్నాయి. బీహార్ లో చూస్తే రాజకీయ దృశ్యం మెల్లగా మారుతోంది. అక్కడ ఆర్జేడీ నాయకత్వంలోని ప్రతిపక్ష కూటమి బలంగా ఉంది. వాస్తవానికి 2020లోనే కూటమి నెగ్గాలి. కానీ బీజేపీ నితీష్ కాంబో బలంగా ఉండడం, మోడీ చరిష్మా నితీష్ పాలన అన్నీ కలసి ఎడ్జ్ లో ఎన్డీయే కూటమికి విజయాన్ని అందించాయి. అయితే ఈ అయిదేళ్ళలో పెరిగిన యాంటీ ఇంకెంబెన్సీ ఈ సమయంలోనే ఎన్డీయే ఇండియా కూటముల మధ్యకు మారుతూ నితీష్ మూడు సార్లు సీఎం గా ప్రమాణం చేయడం వల్ల ఆయన నిలకడ లేని రాజకీయ నాయకుడిగా జనంలో పేరు తెచ్చుకున్నారని అంటున్నారు. అలా నితీష్ ఇమేజ్ బాగా తగ్గిందని సర్వే నివేదికలు చెబుతున్నాయి. కాబోయే సీఎం గా : అదే సమయంలో లాలూ కొడుకు ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్ కే జనాలు ఎక్కువ ఆదరణ చూపిస్తున్నారని సర్వే ఫలితాలు చెబుతున్నాయి. స్టేట్ వైబ్ సర్వే ఆఫ్ బీహార్ తాజాగా చేసిన సర్వే ప్రకారం చూస్తే కనుక నితీష్ కి ప్రజాదరణ గణనీయంగా తగ్గిందని అంటున్నారు. ఈ సర్వే కులాల వారీగా తీసుకుని చేసింది. దీని ప్రకారం చూస్తే కేవలం 25 శాతం మంది మాత్రమే నితీష్ ని తరువాత సీఎం గా కోరుకుంటున్నారు. తేజస్వీ యాదవ్ ని సీఎం గా చూడాలని 32.1 శాతం ప్రజలు కోరుకోవడం విశేషం. ఇక ఎస్టీలు 38 శాతం, 27 శాతం ఎస్సీలు ముస్లింలు, 24 శాతం ఉన్నత వర్గం హిందువులు, 21 శాతం ఓబీసీలు ఉన్నారని తేలింది. అలాగే తేజస్వీ యాదవ్ విషయం తీసుకుంటే యాభై శాతం పైగా ముస్లింలు ఆయనే కాబోయే సీఎం అని అంటున్నారు. ఇక బీజేపీ సొంతంగా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే ఆ పార్టీ సీఎం ని చూడాలని 33.7 శాతం మంది కోరుకుంటున్నట్లుగా వెల్లడి అయింది అదే బీజేపీ నితీష్ నే తమ కూటమి సీఎం గా ప్రకటిస్తే మాత్రం 23.1 మందే ఓటేస్తున్నారు. దాంతో బీజేపీలో కొత్త ఆలోచనలు మొదలయ్యాయని అంటున్నారు. బీహార్ లో అధికారం ఏ కూటమిది అంటే మాత్రం ఆర్జేడీ నాయక త్వంలోని మహాఘటబంధన్ కే 36.1 మంది జై కొడితే ఎన్డీయే పక్షానికి 35.4 శాతం మంది మాత్రమే జై అంటున్నారుట.ఈ సర్వే ఫలితాలు చూసిన తరువాత కమలనాధులు సరికొత్త ఆలోఅనలు చేస్తు న్నారు అని అంటున్నారు. నితీష్ కుమార్ కి జనాదరణ బాగా తగ్గిన నేపథ్యంలో ఎన్డీయే కూటమి నుంచి బీజేపీ



## పిల్లలకు పోషకాహారం...

పెరిగే పిల్లలకు ఎక్కువగా పిండిపదార్థాలు, ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు అవసరమవుతాయి. కాబట్టి వాళ్ల తినే ఆహారంలో అన్నం, చపాతీ, పరాట, పప్పు, పనీర్, గుడ్లు, మాంసం, నెయ్యి, గింజలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఉండేలా చూడాలి. వంటకాల్లో ఉప్పు, కారం, మసాలా పొడులు, ఆవాలు, జీలకర్ర , ధనియాలు, పసుపు లాంటివి తగుమాత్రంలో వాడుతూ ఉండాలి.పిల్లలకు ఆహారం మీద ఆసక్తి కలిగేలా మాట్లాడుతూ తినిపించాలి. ఒకేసారి ఎక్కువగా కాకుండా కొద్దికొద్దిగా పెడుతూ ఉండాలి. దీనివల్ల పిల్లలో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కొంతమంది పిల్లలు భోజనం కంటే అల్పాహారాన్నే ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. అలాంటప్పుడు పిల్లలకు చిరుధాన్యాలతో తయారుచేసిన చిరుతిండ్లు, కూరగాయల చిప్స్, గ్రిల్ చేసిన కూరగాయల ముక్కలు పెట్టవచ్చు. కూరగాయలు ఉడికించిన నీళ్లతో సూప్ తయారు చేసి తాగించవచ్చు. మొలకెత్తిన శనగలు, పెసలతో గుగ్గిళ్లు చేసి తినిపించవచ్చు. తాజా పండ్లు, డ్రైఫ్రూట్స్ పెట్టవచ్చు.కొంచెం పెద్ద పిల్లల ముందు రకరకాల కూరగాయలను ఉంచి వాటి గురించి వివరిస్తూ ఉండాలి. పిల్లలకు ఇష్టమైన కూరలు, పండ్లు ఏవో అడిగి తెలుసుకోవాలి. కూరగాయలను తరిగేటప్పుడు వాటిని వండేటప్పుడు పిల్లల సహాయం తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆ వంటకాల మీద ఆసక్తి కలిగి పిల్లలు ఇష్టంగా తింటారు.



# పార్లర్‌కు వెళుతున్నారా?



పెడిక్యూర్ కోసం బ్యూటీ పార్లర్‌ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఫేస్‌మాస్క్ కోసం బోలెడు డబ్బులు వెచ్చించాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే, తీరిక సమయాల్లోనే... సౌందర్యపోషణ పనిని సులభతరం చేసేందుకు కొన్ని బ్యూటీ గ్యాడ్జెట్స్ ఉన్నాయి. వాటి విశేషాలే ఇవి...

**నెయిల్‌పాలిష్... హుష్‌కాకి...**

నెయిల్‌పాలిష్ వేసుకోవడం సులువే కానీ, దాన్ని తొలిగించడంలోనే ఉంటుంది అసలు చిక్కంతా. అందుకోసం 'నెయిల్‌పాలిష్ రిమూవర్ క్లిప్స్' చక్కగా సహాయ పడతాయి. కాటన్ ప్యాడ్ తీసుకొని, రెండు చుక్కల నెయిల్‌పాలిష్ రిమూవర్ వేసి, దానిని గోళ్లపై ఉంచి ఈ క్లిప్స్ పెడితే సరి. పది నిమిషాల తర్వాత వీటిని తొలగించి కాటన్ ప్యాడ్‌తో నెయిల్‌పాలిష్‌ను ఒక్కసారి రుద్దితే చాలు... చిటికెలో శుభ్రం అవుతుంది. ఈ గ్యాడ్జెట్ ఉంటే దుస్తుల మ్యాచింగ్‌కి తగ్గట్టుగా ఎప్పటికప్పుడు నెయిల్‌పాలిష్‌ను మార్చుకోవచ్చు.

**నిమిషాల్లో ఫేస్‌మాస్క్**

'ఫేస్‌మాస్క్ మేకర్' ఉంటే.. పార్లర్ కోసం పైసా ఖర్చుపెట్టాల్సిన పనిలేదు. ఇంట్లోనే కావాల్సిన మాస్కులను సులువుగా తయారుచేసుకోవచ్చు. ఎన్ని నీళ్లు పోయాలి, ఏయే పదార్థాలు ఎంతెంత మోతాదులో కలపాలి.. లాంటి సూచనలను వాయిస్ మోడ్‌లో ఇస్తుంటుందీ మేకర్. కావాల్సిన విధంగా కూరగాయలు, పండ్లు, విటమిన్ టాబ్లెట్స్, తగినంత నీరు ఇందులో వేసుకొని, బటన్‌ని నొక్కితే సరి. రెండు నిమిషాల్లో పేస్ట్ రెడీ అయిపోతుంది. ఆపై మరొక్కసారి అదే బటన్ నొక్కితే పేస్ట్ అంతా కిందనున్న మాస్క్ ప్లేట్‌లోకి జారుతుంది. అప్పుడు మాస్క్‌ని సులువుగా ముఖంపై పరుచుకోవచ్చు. సెల్ఫ్ క్లీనింగ్ మోడ్ ఆన్ చేస్తే పది సెకన్లలో మెషీన్ శుభ్రమైపోతుంది.

**మస్కారా.. మరింత సులువుగా...**

మస్కారా అప్లై చేసుకునే క్రమంలో పక్కలకు అంటుకోవడం చాలామందికి అనుభవమే. అలాగని అదేపనిగా చెరిపేసి వేసుకుంటే ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఈ సమస్య లేకుండా మస్కారాను చక్కగా, సులువుగా తీర్చిదిద్దుకోవడానికి 'స్టెన్సిల్స్' ఉన్నాయి. వీటిని కళ్ల కింద, రెప్పల పైన అమర్చుకొని మస్కారాను పెట్టుకోవచ్చు. వీటిని ఉపయోగించడం వల్ల ఏవీ కూడా కళ్లలోకి వెళ్లకుండా, పక్కలకు అంటుకోకుండా జాగ్రత్తపడొచ్చు.


**ఫేస్ స్టీమర్**

'ఫేషియల్ స్టీమర్'తో ఆవిరి పడితే క్షణాల్లో ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. ముఖంపై ముడతలు, మచ్చలు, పిగ్మెంటేషన్ వంటి సమస్యలు తగ్గుతాయి. 360 డిగ్రీలలో తిరిగే రొటేటబుల్ స్ప్రేయర్ నాజిల్‌తో కూడిన ఈ స్టీమర్‌ను అవసరానికి తగ్గట్టుగా దాని పొడవు పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. వీలుని బట్టి కూర్చుని లేదా పడుకుని కూడా డీప్ క్లీనింగ్ చేసుకోవచ్చు. ఎక్కడికైనా సులభంగా తీసుకుని వెళ్లొచ్చు.

**పాదాల మెరుపు**

ఇకపై పెడిక్యూర్ కోసం పార్లర్ చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఎంచక్కా ఈ 'ఎలక్ట్రిక్ కాలస్ రిమూవర్' సహాయంతో నిమిషాల్లో పాదాలు మెరిసిపోతాయి. మల్టీఫంక్షనల్ పెడిక్యూర్ కిట్ ఇది. డెడ్ స్కిన్ రిమూవల్ హెడ్, నెయిల్ బఫర్ హెడ్, పాలిషింగ్ హెడ్.. అనే మూడు రోలర్ హెడ్స్‌తో ఉంటుంది. పవర్ బటన్ నొక్కితే పైన అమర్చిన హెడ్ గుండ్రంగా తిరుగుతూ పనిచేస్తుంది. ఇది మృతకణాలను తొలగించి పాదాలను మృదువుగా మార్చడమే కాకుండా బ్యాక్టీరియా పెరుగదలనూ నిరోధిస్తుంది. దీనిలో లోస్పీడ్, హైస్పీడ్ అనే రెండు ఆప్షన్స్ ఉంటాయి.

# కల్తీ లేని నెయ్యి దొరుకుతుందా?



మంది ఎంత పెరిగినా, బజార్లో దొరికే నేతి మిఠాయిలకు కొదవుండదు. ఇక్కడే నెయ్యి తాజాదనం గురించి తార్కికంగా ఆలోచించాలి. స్వచ్ఛమైన నెయ్యిని పొందడం కోసం కల్తీలను పసిగట్టడంతో పాటు, ఇంట్లో స్వయంగా నేతిని తయారుచేసుకోగలిగే మెలకువల గురించి తెలుసుకోవాలి.

**కల్తీ లేని నెయ్యి దొరుకుతుందా?**

మంది ఎంత పెరిగినా, బజార్లో దొరికే నేతి మిఠాయిలకు కొదవుండదు. ఇక్కడే నెయ్యి తాజాదనం గురించి తార్కికంగా ఆలోచించాలి. స్వచ్ఛమైన నెయ్యిని పొందడం కోసం కల్తీలను పసిగట్టడంతో పాటు, ఇంట్లో స్వయంగా నేతిని తయారుచేసుకోగలిగే మెలకువల గురించి తెలుసుకోవాలి.మనం కూరగాయలు, పండ్లు, పూల మొక్కలు పెంచుకుంటాం. పప్పుధాన్యాలు పండించుకుంటాం. కోళ్లు, మేకలను పెంచుకుంటాం! తిరగళ్లతో పిండ్లు ఇసురుకుం టాం! కానీ ఘన, ద్రవ రూపాల్లోని కొవ్వులను మాత్రం బయటి నుంచే కొనుక్కుంటూ ఉంటాం! వంటల కోసం, రుచి కోసం ఉపయోగించే నూనెలు, నెయ్యిలను ఇళ్లలో తయారు చేసుకునే సంప్రదాయం క్రమేపీ అడుగంటింది. అవసరం పెరగడం, ఉత్పత్తులు తగ్గడం వల్ల కల్తీలు సర్వత్రా సర్వసామాన్యపోయాయి. నెయ్యిలోని పోషక విలువల గురించి అవగాహన పెరిగిన తర్వాత, తాజా నెయ్యి కోసం వెంపర్లాట ఊపందుకుంది. కానీ కల్తీ లేని నెయ్యి బజార్లో దొరుకుతుందా? నిజానికి ఎంత ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నా, నూరు శాతం స్వచ్ఛమైన నెయ్యి దొరకని పరిస్థితి నెలకొని ఉంది. అయినా పిండి వంటల తయారీ కోసం, భోజనంలో రుచిని పెంచుకోవడం కోసం తరచూ నెయ్యి మీద ఆధారపడక తప్పడం లేదు. దాంతో మార్కెట్లో దొరికే బ్రాండెడ్ ఘీల మీద ఆధార పడుతున్నాం. లేదంటే గ్రామాల్లో గాలించి తెచ్చుకుంటు న్నాం. అయితే ఇలా మనం స్వచ్ఛమైన నెయ్యినే కొంటున్నామా?

కల్తీ నెయ్యిని ఇలా కనిపెట్టాలి

నెయ్యి విషయంలో కళ్లు, ముక్కు మనల్ని మోసం చేయలేవు. ఘుమఘుమలాడుతూ, లేత బంగారు రంగులో కనిపించేది మాత్రమే స్వచ్ఛమైన నెయ్యి. రంగు, వాసనలు, గాఢతలో తేడాలు కనిపిస్తే, కొన్ని తేలికపాటి పరీక్షలతో నెయ్యిలో జరిగిన కల్తీని సునాయాసంగా కనిపెట్టవచ్చు.

అదెలాగంటే...పాల అవక్షేప పరీక్ష: తెల్ల పేపర్ లేదా ప్లేటు మీద ఒక స్పూను నెయ్యిని వేసి, కొన్ని గంటల పాటు అలాగే వదిలే యాలి. తర్వాత పేపర్, లేదా ప్లేటు మీద ఏవైనా మలినాలు, అవక్షేపాలు కనిపిస్తే ఆ నెయ్యి కల్తీదని అర్థం చేసుకోవాలి. స్వచ్ఛమైన నెయ్యితో ఎలాంటి మరకలు ఏర్పడవు.

స్పష్టత, ఆకృతి: స్వచ్ఛమైన నెయ్యి పారదర్శకంగా ఉంటుంది. నున్నని టెక్స్‌చర్‌ను కలిగి ఉంటుంది. మసకగా ఉన్నా, కణుపులు కనిపించినా, ముద్దగా ఉన్నా దాన్లో కల్తీ జరిగిందని అర్థం చేసుకోవాలి. స్వచ్ఛమైన నేయి, గది ఉష్ణోగ్రతలో ద్రవ రూపంలో ఉంటుంది.

బర్న్ టెస్ట్: ఒక టీ స్పూను నెయ్యిని ప్యాన్‌లో వేడి చేసి అది కల్తీదో కాదో కనిపెట్టవచ్చు. స్వచ్ఛమైన వేడి తగిలిన వెంటనే ఎలాంటి పొగలు, మాడు వాసనలను వెలువరించకుండా క్షణాల్లో కరిగిపోతుంది. మలినాలు కలిసిన నెయ్యి పొగలు, దుర్వాసనలను వెలువరిస్తుంది.నీళ్ల పరీక్ష: గోరువెచ్చని నీళ్లలో కొద్ది పాటి నెయ్యిని వేయాలి. నెయ్యి స్వచ్ఛమైనదైతే వెంటనే నీళ్లలో కరిగిపోతుంది. నీళ్లు కూడా స్పష్టంగా ఉంటాయి. ఒకవేళ ఏదానా మడ్డి, మలినాలు నెయ్యి నుంచి వేరుపడితే, అది కల్తీదని అర్థం చేసుకోవాలి.ఫ్రిజ్ పరీక్ష: నెయ్యిని కొన్ని గంటల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. స్వచ్ఛమైన నెయ్యి హెచ్చుతగ్గులు లేకుండా సమంగా గడ్డకడుతుంది. దీన్లో వేర్వేరు పొరలు, స్ఫటికాలూ కనిపించవు. హెచ్చుతగ్గులతో కూడిన పొరలు, స్ఫటికాలూ కనిపిస్తే అది కల్తీ నెయ్యిని అర్థం.రుచి పరీక్ష: స్వచ్ఛమైన నెయ్యి నోట్లో వేసుకున్నప్పుడు వెన్నలా తగులుతుంది. కల్తీ నెయ్యి తేలికగా గొంతులోకి జారకుండా, దంతాలకూ, నాలుకకూ అంటుకుంటుంది.మరక పరీక్ష: స్వచ్ఛమైన నెయ్యి ఎలాంటి మరకలనూ ఏర్పరచదు. వస్త్రం మీద నెయ్యి మరక ఏర్పడినా, ఏవైనా అవక్షేపాలు మిగిలిపోయినా ఆ నెయ్యి కచ్చితంగా కల్తీదే!

# ఒబెసిటీ.. అధిక బరువే కాదు అంతకు మించి

ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న సమస్య ఒబెసిటీ. వ్యక్తుల ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం వంటి అనేక కారణాలతో ఇప్పుడు ఇదొక జీవనశైలికి సంబంధించిన అంశంగా మారింది. అందరూ దీనిని కేవలం అధిక బరువుతోనే కొలుస్తుంటారు. అయితే ఇది అంతకు మించిన తీవ్రమైన పరిస్థితిగా పరిగణించి పూర్తి స్థాయి చికిత్స చేయాలి అంటున్నారు కేర్ ఆసుపత్రికి చెందిన డా.బిపిన్ సేథీ. రోజువారీ జీవనం మీద ఒబెసిటీ ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. హృద్రోగం, డయాబెటిస్, హై బ్లడ్ ప్రెషర్, కీళ్ల నొప్పులు.. ఇంకా అనేక ఇతర తీవ్రమైన అనారోగ్యాలతో పాటు కొన్ని రకాల కేన్సర్‌లకూ కారణమవుతుంది. కేవలం శారీరకమైనవే కాకుండా డిప్రెషన్, న్యూనతాభావం తదితర మానసిక సమస్యలకూ ఇది దోహదం చేస్తుంది.

సరైన కారణం గుర్తించాలి

ఒబెసిటీ విషయంలో వ్యక్తిగత బాధ్యతా రాహిత్యం, విల్‌పవర్ లోపించడం.. వంటివి చూపిస్తూ బాధితులపైనే పూర్తిగా నెపం వేస్తుంటారు. అలాగే కేవలం ఎక్కువ తినడం, వ్యాయామం లేకపోవడం వంటివి మాత్రమే ఒబెసిటీకి కారణం కావనేది అర్థం చేసుకోవాలి. దీనికి జన్యుపరమైన సమస్యలతో పాటు పరిసరాలు, వాతావరణం, ప్రవర్తన... ఇవన్నీ కూడా కారణాల్లో ఉండొచ్చు.. ఒబెసిటీ కారణాల గురించి మనకు తక్కువ అవగాహన ఉంది. హార్మోనల్ కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఏదేమైనా దీనిని సరైన రీతిలో అర్థం చేసుకునే దశలోనే మనం ఉన్నాం. కాబట్టి త్వరపడి ఏదోఒక కారణాన్ని నిర్ధారించుకుని చికిత్స సరికాదు.


**చికిత్సకు నిర్ణీత వ్యవధి**

ఒబెసిటీ బాధితులు కూడా తామేదో హార్మోనల్ సమస్య అని భావిస్తూ సరైన క్రమపద్ధతిలో కాకుండా త్వరితంగా సమస్య నుంచి బయటపడే మార్గాలు వెతుకుతుంటారు. అది సరైంది కాదు ఈ సమస్య నుంచి కోలుకోవడానికి జీవిత కాలపు ఆరోగ్య నిపుణుల అవసరం ఉంటుంది. వ్యక్తులకు సంబంధించిన డైట్ మాత్రమే కాకుండా తినే ఆహారం, అలాగే వ్యాయామాలను పరిశీలించాల్సి ఉంది. నెగిటివ్ కేలరీ బ్యాలెన్స్‌తో పాటు ఇదొక దీర్ఘకాలికం కొనసాగాల్సిన ప్రక్రియ, అంతే తప్ప శరవేగంగా ఫలితాలను ఆశించడం, వెంటనే బరువు తగ్గాలని కోరుకోవడం, పెళ్లి వంటి వేడుకల కోసం హడావుడిగా సర్జరీ ప్లాన్స్ ఎంచుకోవడం వల్ల సరైన ఫలితం రాదు.

**తీవ్రతకు తగ్గ చికిత్స**

వ్యక్తిగత ఒబెసిటీ తీవ్రతపై ఆధారపడి దీనికి చికిత్స ఉండాలి. అలాగే వ్యక్తిగత ఆరోగ్య ప్రమాదాలు, మానసిక ప్రవర్తన శైలులు, మెటబాలిక్ క్యారెక్టరిస్టిక్స్‌లతో పాటు గతంలోని అధిక బరువు తగ్గించుకునే యత్నాలు వాటి ఫలితాలు కూడా దీనిలో పరిగణనలోకి తీసుకోవాలి. వ్యక్తిగత చికిత్సా పద్ధతులు అనుసరిస్తూ మల్టీ లెవల్ ఒబెసిటీ మేనేజ్‌మెంట్ నెట్‌వర్క్‌తో సమన్వయంతో పనిచేస్తే లక్ష్యం చేరుకోవడానికి వీలవుతుంది. ఒబెసిటీ మేనేజ్‌మెంట్‌లో నైపుణ్యం కలిగిన బృందం పనిచేయాలి.

చికిత్సలో భాగంగా అన్ని రకాల ప్రోగ్రామ్స్ నిర్వహించాలి. రోగి జీవనశైలికి, ప్రాధామ్యాలకు నప్పేలా దీనిని డిజైన్ చేస్తారు. మందుల వాడకాన్ని సమీక్షించడం, మార్పు చేర్పులు, పోషకాల సహకారం, శారీరక కార్యకలాపాలు పెంచడం, కౌన్సిలింగ్, రోగికి నప్పేదైతే బేరియాట్రిక్ సర్జరీ.. వంటివన్నీ ఇందులో భాగంగా ఉంటాయి. పలువురు భావిస్తున్నట్టు ఇది ఒంటరిగా పోరాడే పరిస్థితి కాదు. వైద్య నిపుణుల పర్యవేక్షణ సహకారం అవసరం.



# ముఖానికి మీగడ రాస్తే...

చలికాలంలో ముఖం మీద చర్మం పొడిగా మారి పగులుతుంది. చిన్న పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి మన పెద్దలు చెప్పిన పరిష్కారం పాల మీగడ రాయడమే. పాలను బాగా కాచి చల్లార్చిన తరవాత దానిపై ఒక పొర ఏర్పడుతుంది. దీనినే మీగడ అంటారు. దీనిని ఎక్కువగా స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. శీతాకాలంలో చర్మ సంరక్షణకు మీగడను మించింది లేదు.

**ఎలా రాయాలంటే...**

ముందుగా ముఖాన్ని సున్నిపిండితో రుద్ది శుభ్రం చేసుకోవాలి. తరవాత కొద్దిగా పాల మీగడను తీసుకుని ముఖానికి రాసి వేళ్లతో సున్నితంగా మర్దన చేయాలి. పావు గంట తరవాత మీగడ పూర్తిగా చర్మంలోకి ఇంకిపోతుంది. గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకుని మెత్తని టవల్‌తో అద్దుకోవాలి. సాధ్యమైనంత వరకు సబ్బులు వాడకపోవడం మంచిది. మీగడ రాయడం వల్ల...

ముఖానికి, చేతులకు మీగడ రాసుకోవడం వల్ల చర్మం మీద పేరుకున్న మృతకణాలు తొలగిపోతాయి. మీగడలోని లాక్టిక్ యాసిడ్ చర్మం మీద ఉన్న ఎపిడెర్మల్, డెర్మల్ పొరల్లో కొత్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల చర్మం మృదువుగా కొత్తకాంతితో మెరిసిపోతుంది.

చలి గాలుల వల్ల చర్మం తేమను కోల్పోతుంది. ఇలాంటపుడు మీగడను తరచూ రాస్తూ ఉంటే చర్మానికి తేమ అంది పగుళ్లు ఏర్పడవు. చిన్న పిల్లల చర్మం కోమలంగా ఉంటుంది. రసాయనాలతో కూడిన క్రీమ్‌లు రాయడం అంత మంచిది కాదు. వీరికి పాల మీగడ అద్భుతంగా పనిచేస్తుంది. మీగడలోని కొవ్వు పదార్థం చర్మానికి పోషణను అందిస్తుంది. ముఖానికి మీగడ రాసి మర్దన చేయడం వల్ల చర్మ రంధ్రాలన్నీ తెరచుకుంటాయి. వాటిలో చేరిన మురికి, ఇతర వ్యర్థ పదార్థాలన్నీ తొలగిపోతాయి. చర్మం శుభ్రపడడం వల్ల మొటిమలు, గుల్లలు రావు. బయటికి వెళ్లే ముందు ముఖానికి కొద్దిగా పాల మీగడ రాసుకుంటే ఎండ వల్ల చర్మం నల్లబడకుండా ఉంటుంది. సూర్యరశ్మిలోని ప్రమాదకర కిరణాలనుంచి చర్మానికి రక్షణ లభిస్తుంది.



మీగడలో కొద్దిగా ఓట్స్ పొడి లేదా పంచదార కలిపి దానితో ముఖాన్ని మెల్లగా రుద్దితే చర్మం మృదువుగా మారుతుంది. మీగడలోని పోషకాలు చర్మంలోకి చేరి ముడతలు రాకుండా కాపాడతాయి. ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. మీగడను చేతులకు రాసుకున్నా మంచి ప్రయోజనం కనిపిస్తుంది.

కొంతమందికి ఎండ తగలగానే ముఖం ఎర్రగా కందిపోతుంది. ఇటువంటి వారికి పాల మీగడ బాగా పనిచేస్తుంది. ఎండ వల్ల కలిగే సురుకుపోటును నివారిస్తుంది.

# వృద్ధాప్య లక్షణాలకు చెక్!

వయసు పెరుగుతున్నా కొద్దీ సహజసిద్ధంగా వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తుంటాయి. అయితే కొంతమంది వయసులో ఉండగానే ఈ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఇంట్లోనే ఈ ఏజింగ్ లక్షణాలకు చెక్ చెప్పొచ్చు.



కొద్దిగా నిమ్మరసాన్ని తీసుకొని ముఖంపై ఏజింగ్ లక్షణాలు కనిపిస్తున్న దగ్గర రాయాలి. కొద్దిసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఈ చిట్కా పాటిస్తున్నప్పుడు ఎండకు వెళ్లకూడదు.

-ఆపిల్ సైడర్ వెనిగర్‌లో కొద్దిగా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించాలి. ఏజ్ స్పాట్స్ వద్ద కొంచెం ఎక్కువగా రాయాలి. 15 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి.

-ఏజింగ్ లక్షణాలను తగ్గించడానికి ఆముదం మంచిగా పనిచేస్తుంది. కొద్దిగా ఆముదాన్ని ముఖానికి రాసి, మర్దనా చేయాలి. తర్వాత రోజూ వాడే సబ్బుతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. పాలను ముఖానికి పట్టించి, మర్దన చేస్తే.. సున్నితంగా మారుతుంది. మృతకణాలను తొలిగించడంలో పాలు మేలు చేస్తాయి. పాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మ రక్షణకు ఉపయోగపడుతుంది.తాజా టమోట ముక్కలతో ముఖాన్ని మర్దన చేయాలి. రసం ముఖానికి పట్టేంత వరకూ ఆగాలి. తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.పసుపులో కొద్దిగా రోజ్‌వాటర్ కలిపి.. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. ఇలా ప్రతిరోజూ చేస్తుంటే ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.

# నవ బిజినెస్




## మార్కెట్లకు ట్రంప్ పోటు



**ముంబై-నవభూమి:** ట్రంప్ సుంకాల పోటుతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ భారీగా నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 690 పాయింట్లు పతనమై 80,500 దిగువ స్థాయికి జారుకుంది. చివర్లో కాస్త కోలుకున్న సూచీ 585.67 పాయింట్ల నష్టంతో 80,599.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 203 పాయింట్లు కోల్పోయి 24,565.35 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్క రోజులోనే రూ.5 లక్షల కోట్లకు పైగా తరిగిపోయి రూ.444.52 లక్షల కోట్లకు జారుకుంది. గురువారం ట్రేడింగ్‌లోనూ సెన్సెక్స్ 296 పాయింట్లు, నిఫ్టీ 86 పాయింట్లకు పైగా కోల్పోయాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. సన్‌ఫార్మా 4.49% క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 47 పైసలు పెరిగి రూ.87.18 వద్ద ముగిసింది.సూచీల పతనానికి కారణాలివి..భారత్‌పై 25 శాతం సహా ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ పరిణామం తమ ఎగుమతి వాణిజ్యంపై ప్రభావం చూపనుందన్న ఆందోళనలతో గ్లోబల్ మార్కెట్లతో పాటు దలాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్లూ పెద్దఎత్తున అమ్మకాలకు పాల్పడ్డారు. ముఖ్యంగా ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు అధిక ఒత్తిడికి లోనయ్యాయి.

## బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయోచ్.. ఎంతకు చేరాయంటే



**ముంబై-నవభూమి:**బంగారం, వెండి ప్రియులకు మళ్లీ గుడ్ న్యూస్ వచ్చేసింది. ఈ నేపథ్యంలో నేడు (ఆగస్టు 2, 2025న) గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం నాటికి బంగారం, వెండి ధరలు మళ్లీతగ్గుముఖం పట్టాయి. దీంతో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.210 తగ్గి రూ.99,810 స్థాయికి చేరగా, 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.91,490కి చేరుకుంది. అదే విధంగా, వెండి ధర కిలోకు రూ.2,000 తగ్గి రూ.1,12,900కి చేరింది. ఈ ధరల తగ్గుదల దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కనిపిస్తోంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, మార్కెట్ డిమాండ్‌పై ఆధారపడి కొంతవరకు మారుతాయి. ఆగస్టు 2, 2025 నాటి ధరలు కొన్ని నగరాల్లో ఈ విధంగా ఉన్నాయి.

హైదరాబాద్: 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు) రూ.99,810, 22 క్యారెట్ బంగారం రూ.91,490, వెండి (1 కిలో) రూ.1,22,900.

ఢిల్లీ: 24 క్యారెట్ బంగారం రూ.99,960, 22 క్యారెట్ బంగారం రూ.91,640, వెండి రూ.1,12,900.

ముంబై: 24 క్యారెట్ బంగారం రూ.99,810, 22 క్యారెట్ బంగారం రూ.91,490, వెండి రూ.1,12,900.

చెన్నై: 24 క్యారెట్ బంగారం రూ.99,810, 22 క్యారెట్ బంగారం రూ.91,490, వెండి రూ.1,22,900.బెంగళూరు: 24 క్యారెట్ బంగారం రూ.99,810, 22 క్యారెట్ బంగారం రూ.91,490, వెండి రూ.1,12,900.

**ధరల తగ్గుదలకు కారణాలు**

బంగారం, వెండి ధరల తగ్గుదలకు అంతర్జాతీయ, స్థానిక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా అమెరికన్ డాలర్ ఇండెక్స్ బలపడటం బంగారం ధరల తగ్గుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. బంగారం ధరలు సాధారణంగా డాలర్‌లో లెక్కించబడతాయి. కాబట్టి డాలర్ విలువ పెరిగినప్పుడు బంగారం ధరలు తగ్గుతాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఒడిదుడుకులకు లోనవడం కూడా ఈ తగ్గుదలకు దోహదపడింది.

**పరిశ్రమల్లో వినియోగం..**

వెండి ధరల తగ్గుదలకు ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్‌లో పారిశ్రామిక డిమాండ్ క్షీణించడం. వెండి ఎక్కువగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్ వంటి పరిశ్రమల్లో ఉపయోగించబడుతుంది. గ్లోబల్ ఉత్పాదనలో స్వల్ప క్షీణత వల్ల వెండి డిమాండ్ తగ్గి, ధరలు పడిపోయాయి. స్థానిక మార్కెట్‌లో డిమాండ్ కూడా కొంతవరకు ధరల పతనానికి దోహదపడింది.


## వేగం తగ్గిన వాహనం



న్యూఢిల్లీ: జూలై నెలలో ప్యాసింజర్ వాహన టోకు విక్రయాలు మందగించాయి. దేశంలో అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి సుజుకీ ఇండియా విక్రయాల్లో వార్షిక ప్రాతిపదికన స్వల్ప పెరుగుదల నమోదు కాగా.. టాటా మోటార్స్, హ్యుండయ్ మోటార్ అమ్మకాలు మాత్రం తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా సేల్స్ మాత్రం వరుసగా రెండంకెల, ఏక అంకె వృద్ధిని నమోదు చేయగలిగాయి. గత ఏడాది జూలైలో మారుతి సుజుకీ దేశీయ విక్రయాలు 1,37,463 యూనిట్లుగా ఉండగా.. ఈ ఏడాది జూలైలో అమ్మకాలు 1,37,776 యూనిట్లకు పెరిగాయి. ఈ జూలైలో హ్యుండయ్ మోటార్ సేల్స్ 10% తగ్గి 43,973 యూనిట్లకు జారుకోగా.. టాటా మోటార్స్ మొత్తం అమ్మకాలు 12% క్షీణించి 39,521 యూనిట్లకు పడిపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయ విక్రయాలు 20 శాతం వృద్ధితో 49,871 యూనిట్లకు పెరిగాయి. కంపెనీ యుటిలిటీ వాహనాలకు మార్కెట్లో అధిక డిమాండ్ నెలకొనడం ఇందుకు దోహదపడింది. కియా ఇండియా మొత్తం అమ్మకాలు 8 శాతం పెరిగి 22,135 యూనిట్లకు చేరుకోగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ అమ్మకాలు 3 శాతం పెరుగుదలతో 32,575 యూనిట్లకు, హెూండా కార్ల మొత్తం విక్రయాలు 3% వృద్ధితో 7,524 యూనిట్లుగా నమోదయ్యాయి. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ అమ్మకాలు మాత్రం ఏకంగా 46% పెరిగి 6,678 యూనిట్లకు చేరాయి.

టూవీలర్ ఓకే..ద్విచక్ర వాహన విభాగంలో చాలా కంపెనీల అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నాయి. గత నెలలో హెూండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్‌ఎంఎస్ఐ) దేశీయ విక్రయాలు 4,66,331 యూనిట్లుగా నమోదుకాగా.. హీరో మోటోకార్ప్ సేల్స్ 4,12,397 యూనిట్లకు ఎగబాకాయి. టీవీఎస్ మోటార్ దేశీయ విక్రయాలు 21% వృద్ధితో 3,08,720 యూనిట్లకు చేరగా.. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు 25 శాతం పెరిగి 76,254 యూనిట్లుగా నమోదయ్యాయి. దేశీయంగా బజాజ్ ఆటో టూవీలర్ సేల్స్ 18 శాతం తగ్గి 1,39,279 యూనిట్లకు పడిపోగా.. సుజుకీ మోటార్‌సైకిల్ అమ్మకాలు 96,029 యూనిట్లకు పరిమితమయ్యాయి.

## ఐడీబీఐ బ్యాంక్‌లో వాటాల విక్రయానికి అక్టోబరులో ఆర్థిక బిడ్స్




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ రంగంలోని ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటాల విక్రయాన్ని త్వరితగతిన పూర్తి చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బ్యాంక్‌లో వాటాల విక్రయానికి సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో ఆర్థిక (ఫైనాన్షియల్) బిడ్స్‌ను ఆహ్వానించనున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్టమెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా వెల్లడించారు. విజయవంతమైన బిడ్డర్‌ను వచ్చే ఏడాది మార్చిలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కలిగిన సంస్థలతో ఇప్పటికే ప్రాథమిక చర్చల ప్రక్రియ పూర్తయిందని, మూడో త్రైమాసికంలోనే బిడ్స్‌ను ఆహ్వానించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. విజయవంతమైన బిడ్డర్‌ను ఎంపిక చేసిన అనంతరం అనుమతుల కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)కు పంపించనున్నట్లు చావ్లా తెలిపారు. ఐడీబీఐ బ్యాంక్‌లో మొత్తం 60.72 శాతం వాటాల విక్రయానికి సంబంధించి ప్రభుత్వం, భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ).. అక్టోబరు 2022లో ఇన్వెస్టర్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)ను ఆహ్వానించాయి.

## భారతదేశంలో సిమంధర్‌తో ప్రత్యేకంగా భాగస్వామ్యం చేసుకున్న బెకర్




**హైదరాబాద్-నవభూమి:**భారతదేశంలో సిమంధర్‌తో ప్రత్యేకంగా భాగస్వామ్యం చేసుకున్న బెకర్ - సిపిఏ, సిఎంఏ గ్లోబల్ అకౌంటింగ్ కెరీర్‌లలో కామర్స్ విద్యార్థులకు కొత్త యుగం ప్రారంభమైందిఈ భాగస్వామ్యం బెకర్ అంతర్జాతీయ విశ్వసనీయతను సిమంధర్ ఆన్-గ్రౌండ్ నైపుణ్యాన్ని మిళితం చేస్తుంది, భారతీయ నిపుణుల కోసం సిపిఏ సిఎంఏ సంసిద్ధతలో నూతన ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, భారతదేశంలోని సిపిఏ సిఎంఏ అభ్యర్థులు ఏఐ - ఆధారిత అధ్యయన సాధనాలు, పరీక్ష-సమలేఖన పాఠ్యాంశాలు , విషయ నిపుణులు బోధించే ప్రత్యక్ష కోర్సులతో పాటు మార్గదర్శకత్వం, కెరీర్ ప్లేస్‌మెంట్ అవకాశాల నుండి ప్రయోజనం పొందుతారు.

2020 నుండి భారతదేశంలో సిపిఏ ల సంఖ్య 450% కంటే ఎక్కువ పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ అకౌంటింగ్ ప్రతిభ పైప్‌లైన్‌ను నిర్మించే ప్రయత్నాలను ఈ భాగస్వామ్యం బలపరుస్తుంది.

భారతదేశంలోని ప్రముఖ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ కంపెనీలలో ఒకటైన సిమంధర్ ఎడ్యుకేషన్ ను అకౌంటింగ్ పరీక్ష సమీక్ష , నిరంతర ప్రొఫెషనల్ విద్యలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బెకర్ తమ వ్యూహాత్మక భాగస్వామిగా ఎంచుకుంది. ఈ భాగస్వామ్యం కింద, సిమంధర్ ఎడ్యుకేషన్ భారతదేశంలో బెకర్స్ సిపిఏ , సిఎంఏ పరీక్ష సమీక్ష ఏకైక అధీకృత సంస్థగా కార్యకలాపాలను నిర్వహించనుంది.

భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా సర్టిఫై చేయబడిన అకౌంటెంట్లకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చటానికి ఈ భాగస్వామ్యం అకౌంటింగ్ విద్యలో రెండు విశ్వసనీయ పేర్లను ఒకచోట చేర్చింది. భారతదేశంలో లైసెన్స్ పొందిన సిపిఏ ల సంఖ్య 2020 నుండి 450% పెరిగింది, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన శిక్షణా పరిష్కారాలకు కూడా డిమాండ్ అంతే గొప్పగా వుంది. ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామి సంస్థలు భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నందున భారతీయ సంస్థలు అంతర్జాతీయ అకౌంటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నందున, బెకర్ , సిమంధర్ ఎడ్యుకేషన్ మధ్య ఈ భాగస్వామ్యం దేశంలో ఆర్థిక , అకౌంటింగ్ ప్రతిభ భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది.

బెకర్ సిమంధర్ ఎడ్యుకేషన్ దీర్ఘకాలిక భాగస్వామ్యం కలిగి ఉన్నప్పటికీ, భారతీయ అకౌంటింగ్, ఫైనాన్స్ నిపుణులు విలువైన పరిజ్ఞానం సంపాదించడంలో సహాయపడటానికి అత్యున్నత నాణ్యత గల కోర్సులను అందించడానికి ఈ భాగస్వామ్యం, వారి భాగస్వామ్య దృష్టిని విస్తరిస్తుంది. బెకర్ ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయ పరీక్ష సమీక్ష కోర్సులను సిమంధర్ నిపుణుల బోధన, మార్గదర్శకత్వం , కెరీర్ మద్దతుతో

## మరోసారి రూ.2000 నోట్ల ప్రస్తావన




**ముంబై-నవభూమి:**ఎద్ద నోట్ల రద్దు తర్వాత చలామణిలోకి తీసుకొచ్చిన కరెన్సీ నోటు రూ.2000, రూ.500. ఇందులోనూ రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలామణి నుంచి ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. 2023, మే 19న ఈ నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో మార్కెట్లో రూ.3.56 లక్షల కోట్లు విలువైన నోట్లు ఉండగా క్రమంగా అవి బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చేశాయి. అయితే, ఇప్పటికీ ప్రజల వద్ద రూ.2000 నోట్లు ఉన్నాయంటే మీరు నమ్ముతారా? అవునండీ అది నిజమే. ఇంకా ప్రజల వద్ద ఏకంగా రూ.6017 కోట్లు విలువైన రూ.2 వేల కరెన్సీ నోట్లు ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ తాజాగా ప్రకటన చేసింది.మొత్తం ముద్రించిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.31 శాతం నోట్లు బ్యాంకులకు తిరిగి వచ్చాయని ఆర్‌బీఐ తెలిపింది. అయినప్పటికీ కొంత మంది ఈ పెద్ద నోట్లను తమ వద్దే ఉంచేసుకుంటున్నారు. కొందరు తెలిసి చేస్తే, మరి కొందరు తెలియకుండా ఎక్కడో పెట్టి మర్చిపోయారని చెప్పవచ్చు. అలా మీ వద్ద కూడా రూ.2000 నోట్లు ఉంటే మీరు ఇప్పటికీ ఆ నోట్లను మార్చుకోవచ్చు. అందుకోసం మీరు ఎక్కడికీ వెళ్లక్కర్లేదు. మన హైదరాబాద్‌లోనే మార్చుకోవచ్చు. హైదరాబాద్‌లోని రిజర్వ్ బ్యాంక్ కార్యాలయానికి నేరుగా వెళ్లి ఈ నోట్లను అందిస్తే మీ బ్యాంకు ఖాతాలో ఆ విలువను ఆర్‌బీఐ జమ చేస్తుంది. అలాగే మీరు స్పీడ్ పోస్ట్ ద్వారానూ ఈ నోట్లను పంపించి మార్చుకోవచ్చు.రూ.2000 నోట్లను హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌బీఐకి చెందిన 19 ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకోవచ్చు. అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, చండీగఢ్, చెన్నై, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా, జమ్మూ, కాన్పూర్, ముంబై, లక్నో, ఢిల్లీ, పాట్నా, నాగ్‌పూర్, తిరువనంతపురంలోని ఆర్‌బీఐ ఆఫీసులకు నేరుగా వెళ్లడం గానీ, పోస్టు ద్వారా గాని నోట్లను పంపించి మార్చుకోవచ్చు. పోస్టాఫీసు ద్వారా పంపించాలనుకునే వారు మీ ఆధార్ నంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు, నోట్ల విలువ, వంటి పూర్తి సమాచారంతో ఉండే ఫారం నింపాలి. ఆర్‌బీఐకి సీల్డ్ కవర్లో నోట్లను పంపించాలి. వాటిని పరిశీలించి మీరు సూచించిన బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తారు.క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ.2000 పెద్ద నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఈ క్లీన్ నోట్ పాలసీలో భాగంగా పాత నోట్లు, వాడుకలో తగ్గిన నోట్లు, పెద్దగా అవసరం పడని నోట్లను ఉపసంహరిస్తారు. 2016, నవంబర్‌లో రూ.1000, రూ.500 పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత ఈ రూ.2000 నోట్లను తీసుకొచ్చిన సంగతి తెలిసింది. ఆ తర్వాత రెండేళ్ల తర్వాత 2018-19 సమయంలోనే ఈ నోట్లను ముద్రించడం ఆపేశారు. ఆ తర్వాత 2023, మే 19న వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది ఆర్?బీఐ.

## మరో 2 బ్యాంకులు విలీనం.. ఆర్‌బీఐ ఆమోదం..




**ముంబై-నవభూమి:** దేశీయ కోఆపరేటివ్ బ్యాంకింగ్ సెక్టార్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ , సర్వస్వత్ కో ఆపరేటివ్ బ్యాంకులు విలీనమవుతున్నాయి. ఈ రెండు బ్యాంకుల వాలంటరీ విలీనానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ఆమోదం తెలిపింది. ఈ రెండు బ్యాంకులు ముంబై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ రెండు బ్యాంకుల విలీనానికి గత జూలై, 2025లోనే ప్రతిపాదన రాగా.. తాజాగా సెంట్రల్ బ్యాంకు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. ఈ రెండు బ్యాంకుల విలీనం ఆగస్టు 4, 2025 నుంచే అమలులోకి వస్తుంది. బ్యాంకు డిపాజిటర్లకు భద్రత కల్పించడం, బ్యాంకింగ్ సేవలు కొనసాగించేందుకు, కోఆపరేటివ్ బ్యాంకింగ్ సెక్టార్‌పై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంకులో తలెత్తిన పాలనా పరమైన సమస్యను పరిష్కరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విలీనం బ్యాంకు వ్యాపార విస్తరణ కోసం జరిగింది కాదని చెప్పవచ్చు. ఈ రెండు బ్యాంకుల్లో తలెత్తిన సంక్షోభాలకు పరిష్కారం చూపేందుకని విశ్లేషకులు చెబుతున్నారు. ఇకపై న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్ అన్ని ఆస్తులు, బాధ్యతలను సరస్వత్ బ్యాంక్ చేపడుతుంది. అన్ని శాఖలు సరస్వత్ బ్యాంక్ పరిధిలో పని చేస్తాయి.ఈ విలీన ప్రక్రియ పూర్తి చేసేందుకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 56, సెక్షన్ 44ఏ సబ్ సెక్షన్ 4 కింద దఖలు పడిన అధికారల మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. న్యూ ఇండియా కోఆరేటివ్ బ్యాంక్ డిపాజిటర్లు, ఇతర కస్టమర్లకు ఆగస్టు 4, 2025 నుంచి సరస్వత్ బ్యాంక్ సేవలందిస్తుంది. వారిక డిపాజిట్లకు, ఇతర ప్రయోజనాలకు పూర్తి రక్షణ ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది.న్యూ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌లో రూ. 122 కోట్ల స్కామ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి, 2025 లో ఎన్ఐసీబీఎల్‌పై ఆర్‌బీఐ నిఘా పెట్టింది. సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులకు ఈ రూ. 122 కోట్ల నిధుల దుర్వినియోగానికి సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి నుంచి ఆర్‌బీఐ నియంత్రణా పరిశీలనలోకి వెళ్లింది న్యూ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్. ఈ క్రమంలోనే సరస్వత్ బ్యాంకులో విలీనం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పుడు ఆర్‌బీఐ పచ్చ జెండా ఊపింది.

## లోన్లు, క్రెడిట్ కార్డులు అంటూ ఫోన్ కాల్స్ విసిగిస్తున్నాయా?

# చిన్న చిట్కాలతో ఇలా ఆపొచ్చు!




**న్యూఢిల్లీ-నవభూమి:**మనం ఏదో పనిలో బిజీగా ఉంటాం. అంతలో ఏదో కొత్త నంబర్ నుంచి సడెన్‌గా ఫోన్ వస్తుంది. అదేదో ఎమర్జెన్సీ కాల్ అనుకొని మనం కాల్ లిఫ్ట్ చేస్తే.. లోన్ తీసుకోవాలనో.. క్రెడిట్ కార్డు తీసుకోవాలనో.. తక్కువ వడ్డీ రేటుకే లోన్ ఇస్తామనో.. మా బ్యాంకులో అకౌంట్ తీసుకోండి అంటూ ఇలా ఏదేదో చెప్పేవే ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి కాల్స్ మన మూడ్ మొత్తం పోయేలా చేస్తుంటాయి. కొన్ని సార్లు అటునుంచి కాల్స్ చేసిన వారితో గొడవలు పెట్టుకున్న ఘటనలు చూస్తూనే ఉంటాం. ఒకరికో ఇద్దరికో కాదు.. ఇది చాలా మందిని వేధించే సమస్యే. నిత్యం ఇలాంటి ప్రమోషనల్, మార్కెటింగ్ కాల్స్ ఇబ్బంది పెడుతుంటాయి.చాలా మంది వీటిని ఎలా ఆపాలో తెలియక ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం.. లిఫ్ట్ చేసి ఇంకోసారి చేయకండి అని చెప్పడం చేస్తుంటారు. వాటిని బ్లాక్ చేసినా.. మళ్లీ వేరే నంబర్ల నుంచి కాల్స్ చేస్తూనే ఉంటారు. కానీ కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా వీటిని కట్టడి చేసే అవకాశం ఉంది. అవేంటో మనం ఇప్పుడు చూద్దాం. ఇలాంటి కాల్స్ బారిన పడకుండా ఉండాలంటే ముందుగా చేయాల్సింది మీ నంబరు మీద DND ఆప్షన్ ఎనేబుల్ చేయడం. దీనిని 3 పద్ధతుల ద్వారా చేసుకోవచ్చు.START 0 అని టైప్ చేసి.. 1909 కి ఎస్ఎంఎస్ చేయాలి. అప్పుడు అన్ని సంస్థల నుంచి మీకు ప్రమోషనల్ కాల్స్ ఆగుతాయని చెప్పొచ్చు. అయితే ఇక్కడ మనకు అవసరమైన బ్యాంక్ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించిన మెసేజ్‌కు కూడా రాకపోవచ్చు.

Https://www.dndcheck.co.in వెబ్‌సైట్ ఓపెన్ చేసి .. అక్కడ నేషనల్ డునాట్ కాల్ రిజిస్ట్రీలో మీరు రిజిస్టర్ చేసుకున్నా కూడా ఈ కాల్స్ ఆపొచ్చు. అప్పటికీ కాల్స్ వస్తుంటే 1909 నంబర్‌కు ఫోన్ చేసి కంప్లైంట్ చేయొచ్చు.


మై జియో, ఎయిర్‌టెల్ థ్యాంక్స్, వీఐ ఇలా టెలికాం ప్రొవైడర్ యాప్స్‌లోనూ డీఎన్‌డీ సెట్టింగ్స్‌లోకి వెళ్లి దీనిని బ్లాక్ చేసే అవకాశం ఉంటుంది.

ఇంకా మీరు డీఎన్‌డీ సెట్టింగ్స్ యాక్టివ్ చేసినా కాల్స్ విసిగిస్తుంటే అప్పుడు ఫోన్‌లోని కాల్ బ్లాకింగ్ ఫీచర్ ఉపయోగించాలి. ట్రూకాలర్ వంటి కొన్ని థర్డ్ పార్టీ యాప్స్.. స్పామ్ కాల్స్, బ్యాంక్ లేదా మార్కెటింగ్ కాల్స్ వంటి వాటిని గుర్తిస్తాయి. అలాంటి నంబర్స్ నుంచి కాల్స్ వస్తే అప్పుడు ఆ కాల్స్‌ను స్పామ్‌గా మార్క్ చేస్తే మళ్లీ అలాంటి కాల్స్ రావు.

మీకు ఏదైనా ఒకే బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ లేదా మార్కెటింగ్ సంస్థ నుంచి కాల్స్ వస్తే.. నేరుగా సదరు కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. ఇక్కడ మీరు ప్రిఫరెన్స్ మార్చుకోవడం ద్వారా స్పామ్, ప్రమోషనల్ కాల్స్ బ్లాక్ చేయొచ్చు.

బ్యాంక్ వెబ్‌సైట్ లేదా యాప్‌లో లాగినై.. ప్రిఫరెన్స్ మార్చుకోవడం ద్వారా ఇలా అనవసరపు ఫోన్ కాల్స్ నియంత్రించొచ్చు.

## వృద్ధిరేటుకు ఊచకోతే..! ట్రంప్ టారిఫ్‌లతో దేశ జీడీపీ ప్రగతికి బ్రేకులు



**న్యూఢిల్లీ-నవభూమి:** వాణిజ్య ఒప్పందం కోసం భారత్ మెడలు వంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా విధించిన సుంకాలు.. దేశ జీడీపీ ప్రగతికి ప్రతిబంధకాలేనని మెజారిటీ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 25 శాతం టారిఫ్‌లుంటాయని ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తం కొనసాగితే దేశ జీడీపీ ఈసారి 6 శాతం దిగువనే నమోదు కాగలదని ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారిప్పుడు. 20 నుంచి 40 బేసిస్ పాయింట్లు దిగజారవచ్చని అంతా అభిప్రాయపడుతున్నారు. ఏఎన్‌జెడ్ ఎకనామిస్టులు ధీరజ్ నీమ్, సంజయ్ మాథూర్ స్పందిస్తూ.. 'అమెరికా 25 శాతం టారిఫ్‌లు వచ్చే ఏడాది మార్చి 31దాకా అమలైతే భారత జీడీపీ వృద్ధిరేటు 40 బేసిస్ పాయింట్లు క్షీణించవచ్చు' అంటున్నారు.ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.1 శాతంగానే ఉంటుందని వారి అంచనా. దీంతో ట్రంప్ టారిఫ్ దెబ్బకు 5.5 శాతం దరిదాపుల్లోకి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే బార్క్‌లేస్ 30 బేసిస్ పాయింట్లు, నొమురా 20 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్నాయి. అలాగే ఫిచ్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం భారత జీడీపీ 6.3 శాతంగానే ఉండొచ్చని అంచనా వేసింది. మునుపు 6.4 శాతంగా ఉన్నది. ఇక పెట్టుబడులకూ ఇబ్బందేనని హెచ్‌ఎస్‌బీసీ ఆర్థికవేత్తలు చెప్తున్నారు.

**మోదీకి మిత్రుడి గట్టి షాక్**

అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్.. తనకు గొప్ప మిత్రుడని చెప్పుకుంటూపోయిన ప్రధాని మోదీకి గట్టి షాకే తగిలింది. రష్యాతో స్నేహానికి చెక్ పెట్టకుండా, దానితో వాణిజ్య సంబంధాలను ఇంకా బలపర్చుకుంటున్నందుకుగాను ట్రంప్ ఏకంగా పెనాల్టీలనే విధించారు మరి. నిజానికి నువ్వా-నేనా అన్నట్టు టారిఫ్‌లతో కొట్టుకున్న అమెరికా-చైనాల మధ్య కూడా ఈ జరిమానాలు చోటుచేసుకోలేదు. తన మాట వినడం లేదని చైనాపై టారిఫ్‌లను పెంచారే తప్ప.. ఏనాడూ పెనాల్టీలను మాత్రం ట్రంప్ విధించలేదు. కానీ భారత్‌పై పెనాల్టీలను వేశారు. దీంతో ఇది మోదీ దౌత్య వైఫల్యమేనన్న విమర్శలు అంతటా వినిపిస్తున్నాయిప్పుడు.

భారత్‌పై తగ్గేదేలే..భారత్‌సహా 69 దేశాలపై శుక్రవారం ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఈ మేరకు వైట్‌హౌజ్ నుంచి ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ విడుదలవగా, ఇందులో భారత్‌పై 25 శాతం టారిఫ్‌ను అలాగే కొనసాగించారు. కానీ, బంగ్లాదేశ్‌పై 35 శాతం నుంచి 20 శాతానికి, పాకిస్తాన్‌పై 29 శాతం నుంచి 19 శాతానికి సుంకాలను ట్రంప్ తగ్గించడం గమనార్హం. ఇక 10 శాతం నుంచి 41 శాతం వరకు ఆయా దేశాలపై టారిఫ్‌లు పడగా.. టాప్-10 దేశాలపై 30 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలున్నాయి. ఈ దేశాల్లో సిరియాపై అత్యధికంగా 41 శాతం ఉంటే.. లావోస్, మయన్మార్‌లపై 40 శాతం, స్విట్జర్లాండ్‌పై 39 శాతం, ఇరాక్, సెర్బియాలపై 35 శాతం, అల్జీరియా, బోస్నియా, లిబియా, దక్షిణాఫ్రికాలపై 30 శాతం చొప్పున టారిఫ్‌లున్నాయి. బ్రెజిల్, బ్రిటన్‌పై 10 శాతం, జపాన్, ఇజ్రాయెల్, ఈయూలపై 15 శాతం చొప్పున ఉన్నాయి.

**1 కాదు.. 7 నుంచి**

టారిఫ్‌లతో ఠారెత్తిస్తున్న ట్రంప్.. వాటి అమలు విషయంలో పొంతన లేని ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆగస్టు 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని చెప్పగా.. ఇప్పుడు 7 నుంచి అమలవుతాయంటున్నారు. అయితే ఇది పొడిగింపు కాదని, కొత్త టారిఫ్‌ల వసూలుకు తగ్గట్టుగా కస్టమ్స్ శాఖ సిద్ధం కావడానికి మరింత సమయం ఇస్తున్నామని వైట్‌హౌజ్ వర్గాలు తెలిపాయి. కాగా, శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ముంబైలో ఆయా రంగాల ఎగుమతిదారులతో సమావేశం కానున్నారు. వారి ఆందోళనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటారని సమాచారం.

పెనాల్టీపై లేని స్పష్టత..రష్యా నుంచి ఆయుధాలు, ముడి చమురును కొంటున్నందుకు అమెరికా అధినేత ట్రంప్.. భారత్‌పై విధించిన జరిమానా ఎంతన్నదానిపై స్పష్టత లేకుండా ఉన్నది. శుక్రవారం వైట్‌హౌజ్ వర్గాలు విడుదల చేసిన నూతన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లోనూ దీనిపై క్లారిటీ ఇవ్వలేదు మరి. కాగా, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని ఆలస్యం చేస్తున్న దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ సుంకాలతో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇలా జపాన్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్లను దారికి కూడా తెచ్చుకున్నారు. ఈ క్రమంలోనే భారత్‌పైనా బుధవారం 25 శాతం సుంకాలను ప్రకటించారు. అలాగే రష్యాతో వాణిజ్య సంబంధాలకుగాను పెనాల్టీలూ ఉంటాయని చెప్పినది విదితమే.

**రూ.3.5 లక్షల కోట్ల ఎగుమతులపై ప్రభావం!**

అమెరికా విధించిన 25 శాతం టారిఫ్‌ల ప్రభావం.. ఆ దేశానికి వెళు్తన్న భారతీయ ఎగుమతుల్లో దాదాపు సగం ఎగుమతులపై పడవచ్చని అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25) అమెరికాకు భారత్ నుంచి 86.5 బిలియన్ డాలర్ల వాణిజ్య ఎగుమతులు జరిగాయి. అయితే ఇందులో సగం ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్, పెట్రో ఉత్పత్తులు తదితరాల ఎగుమతులే. వీటిపై ఇప్పటికీ సుంకాల మినహాయింపున్నది. దీంతో అమెరికా సుంకాల ప్రభావం.. 40 బిలియన్ డాలర్ల (రూ.3.5 లక్షల కోట్లు) మేర జరిగే వస్తూత్పత్తుల ఎగుమతులపైనే ఉండొచ్చన్న అభిప్రాయాలు ఆర్థిక, వ్యాపార-పారిశ్రామిక రంగాల విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. కాగా, అమెరికాతో వాణిజ్య ఒప్పందం త్వరలోనే కుదురుతుందన్న ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేస్తున్నది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ ఆదివారం 03 । ఆగస్టు । 2025

## కింగ్డమ్ మూవీపై హిమాన్షు షాకింగ్ రివ్యూ.. విజయ్ దేవరకొండ రిప్లై




విజయ్ దేవరకొండ లేటెస్ట్ మూవీ కింగ్డమ్ ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ మూవీ జులై 31న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. సత్యదేవ్ కీలక పాత్రలో మెరిశారు. మూవీలో విజయ్ యాక్షన్, అనిరుధ్ మ్యూజిక్, బ్యాక్ డ్రాప్ బాగుందని టాక్ వినిపిస్తోంది. దీంతో చాలా ఏళ్ల తర్వాత కొండన్నకు హిట్ పడిందని ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అయితే కింగ్డమ్ మూవీని తాజాగా కేటీఆర్ కుమారుడు హిమాన్షు చూసి తన అభిప్రాయాన్ని తెలిపారు. కింగ్డమ్ సినిమాకు హిమాన్షు పాజిటివ్ రివ్యూ ఇచ్చారు. విజయ్ దేవరకొండ నటనను హిమాన్షు ప్రశంసించారు. ఈ సినిమాను చూసేందుకు హైదరాబాదు ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ లోని థియేటర్ కు వెళ్లారు. సినిమా చూసిన తర్వాత హిమాన్షు ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఇద్దరు స్నేహితులతో కలిసి కింగ్డమ్ చూశానని తెలిపారు. మొదటిసారిగా థియేటర్ లో సినిమా చూడటం ఉత్సాహభరితంగా అనిపించింది. థియేటర్ లోని బిగ్ స్క్రీన్, ఆడియన్స్ మధ్య కింగ్డమ్ వైబ్ గూస్ బంప్స్ తెప్పించాయి అని తెలిపారు. హిమాన్షు ట్వీట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

నవచిత్ర



## పెళ్లయిన హీరోయిన్ల సరసన ఎవరీ చందురూడు?





అతడు ఎప్పుడూ పార్టీల్లో తలమునకలుగా ఉంటాడు. యువ కథానాయికలతో కలిసి వైన్ గ్లాస్ ఒలకబోస్తుంటాడు. అగ్ర కథానాయికలు .. మిడిలేజీ నటీమణులతో లేదా లేజీ గాళ్స్ తో.. ఎప్పుడూ ఎంతో చనువుగా ఉండగలడు. అప్పటికే పెళ్లయిన టాప్ హీరోయిన్స్ తో అత్యంత సన్నిహితంగా మెలుగుతూ లేదా వారితో కలిసి సెల్ఫీలు, ఫోటోలు దిగుతూ సరసంగా మాట్లాడుతూ, మజాక్ చేస్తూ ఎప్పుడూ చర్చల్లో నిలుస్తాడు. మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చేంత స్టఫ్ అతడిలో ఏం ఉంది? అంటే దానికి సమాధానం ఈ ఫోటోగ్రాఫ్‌లు, వీడియోలు. బతకడానికి ఏం చేస్తాడు? ఈ స్పెషలిస్ట్ గాళ్స్ బోయ్‌ఎవరో ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు. అతడు ది గ్రేట్ ఒర్రీ అలియాస్ ఓర్హాన్ అవ్రతమణి. అతడు బతకడానికి ఏ జాబ్ చేస్తావ్? సంపాదన ఉందా? అంటూ వెంకీ మామను ప్రకాష్ రాజ్ నిలదీసినట్టు ప్రశ్నిస్తే.. దానికి సమాధానం లేదు. అతడు రిలయన్స్ కంపెనీలో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడని అంటారు. కానీ అతడు నైట్ పార్టీల్లో సెల్ఫీలు, ఫోటోలు దిగుతూ, భామలతో సరసమాడుతూ సంపాదిస్తానని చెబుతుంటాడు. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో కూడా అర్థం కాని గందరగోళం సృష్టిస్తాడు. అయితే అతడు నైట్ పార్టీల్లో గొప్ప ఎంటర్ టైన్ మెంట్ ని అందిస్తూ ఆర్జిస్తాడని కొంత స్పష్టత వచ్చింది ఈ ఫోటోలు చూసాకే! ఇలాంటి గజిబిజి లైఫ్‌లోను ప్రశాంతంగా జీవించే లేడీ గ్యాంగ్ మేన్ ఓర్హాన్ అవ్రతమణి బర్త్ డే నేడు. ఈ సందర్భంగా బాలీవుడ్ అందగత్తెలతో అతడు దిగిన సెల్ఫీలు, ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్ ని హోరెత్తిస్తున్నాయి. ఓర్హాన్ నారీ నారీ నడుమ ఏ రేంజులో నలిగిపోతున్నాడో చూపించే ఓ ఫోటోగ్రాఫ్ వీటిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో సైఫ్ ఖాన్ సతీమణి ది గ్రేట్ కరీనా కపూర్ ఖాన్, రణ్ వీర్ సింగ్ సతీమణి దీపిక పదుకొనేతో అతడి స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. నేటితరం కథానాయికలతోనే కాదు.. సీనియర్ భామలతో అతడు ఎంతో సరసంగా సరదాగా ఫోటో దిగాడు. దీనిని యూత్ వైరల్ గా షేర్ చేస్తున్నారు. అన్నట్టు ఒర్రీ వయసు ఎంత? అంటే.. ఇప్పుడు 30 వ బర్త్ డే చేసుకుంటున్నాడు. ఓర్రీ సిగ్నేచర్ మార్క్: బాలీవుడ్ లో నైట్ పార్టీల నుంచి వచ్చే ప్రతి ఫోటోలో ఒర్రీ సిగ్నేచర్ మార్క్ ఫోజ్ ఎప్పుడూ చర్చనీయాంశం. అతడు స్టార్లతో ఎంతో సరదాగా కలిసిపోతూ ఒక ప్రత్యేకమైన ఆహార్యంతో కనిపిస్తుంటాడు. అతడి రూపం, ఎక్స్ ప్రెషన్ ప్రతిదీ సందేహాలకు తావిస్తుంది. అతడిని ఇలా చూశాక, కొందరు అని కూడా కామెంట్ చేసారు. ఈ కామెంట్లకు అతడు చాలా సీరియస్ గా కౌంటర్లు కూడా వేసాడు. నెటిజనుల దూషణలకు ఒర్రీ సమాధానాలు కూడా గతంలో చర్చగా మారాయి. వివాదాలతో పాటు ప్రమోషన్ కూడా కొట్టేయడం అతడి ప్రత్యేకత.

## రెడ్ బికినీతో గుబులు రేపిన కిమ్ శర్మ



వరుస ఎఫైర్లు, డేటింగ్ కహానీలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే కిమ్ శర్మ ఇటీవల కొంతకాలంగా సైలెంట్ గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ భామ చివరిసారిగా యువహీరో హర్షవర్ధన్ రాణేతో డేటింగ్ చేసినప్పుడు నిరంతరం వార్తల్లో నిలిచింది. రకరకాల కారణాలతో రాణేతో కిమ్ బ్రేకప్ అయింది. అంతకుముందు కెన్యాకు చెందిన డ్రగ్ డాన్ అలీపుంజాని పెళ్లాడిందని కూడా కథనాలొచ్చాయి. కెన్యన్ డాన్ తో కిమ్ ఫోటోలు కూడ వెబ్ లో వైరల్ అయ్యాయి. 2017లో ఈ జంట విడిపోయారని వార్తలు వచ్చాయి.

అయితే కిమ్ డేటింగ్ హిస్టరీలో సెన్సేషనల్ సెలబ్రిటీలకు కొదవేమీ లేదు. అంతకుముందు కిమ్ ప్రముఖ భారత టెన్నిస్ ఆటగాడు లియాండర్ ఫేస్ తో సుదీర్ఘ కాలం డేటింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. కానీ లియాండర్ నుంచి ఈ బ్యూటీ విభేధాల కారణంగా విడిపోయింది. ఈ జంట డేటింగ్, బ్రేకప్ వార్తలు నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో కొచ్చాయి. ఇటీవల కొంతకాలంగా కిమ్ శర్మ అనవసర వివాదాల్లోకి రాకుండా స్థబ్దుగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి సోషల్ మీడియాల్లో నిరంతరం ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఫాలోవర్స్ కి ట్రీటిస్తోంది.

టోన్డ్ ఫిజిక్ తో గుబులు:

తాజాగా కిమ్ షేర్ చేసిన రెడ్ హాట్ బికినీ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. కిమ్ విదేశీ బీచ్ లో మైమరిచి బికినీ అందాలను ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా కిమ్ శర్మ టోన్డ్ బాడీ, తీర్చిదిద్దిన యాబ్స్ ఆశ్చర్యపరుస్తున్నాయి. 45 వయసులో ఈ బ్యూటీ పర్ఫెక్ట్ ఫిట్ లుక్ యువతరం గుండెల్లో గుబులు రేపుతోంది. చూస్తుంటే కిమ్ శర్మ తిరిగి టాలీవుడ్ బాలీవుడ్ లో బిజీ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

ఖడ్గంతో టాలీవుడ్ లోను..

కిమ్ శర్మ టాలీవుడ్ లో ఖడ్గం అనే చిత్రంలో నటించింది. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తెరకెక్కించిన ఈ చిత్రంలో రవితేజ, శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, సోనాలి బింద్రే తదితరులు నటించారు. ఆంజనేయులు అనే తెలుగు చిత్రంలోను కిమ్ నటించింది. బాలీవుడ్ లో పలు హిట్ చిత్రాల్లో నటించిన కిమ్ శర్మ, హర్షవర్ధన్ రాణే సరసన ఓ ప్రేమకథా చిత్రంలో నటించింది. ఆ సమయంలోనే ఇద్దరి మధ్యా ప్రేమాయణం మీడియా హెడ్ లైన్స్ లో నిలిచింది.

## వయసు ఒక నంబర్ మాత్రమే.. షాకిస్తున్న 63 ఏళ్ల స్టార్ డేటింగ్



అతడికి 63.. ఆమెకు 37 .. 26 సంవత్సరాల వయసు వ్యత్యాసం.. అయినా ఆ ఇద్దరూ చిలుకా గోరింకల్లా కలిసిమెలిసి ఉన్నారు. పబ్లిక్ లో జంటగా షికార్లు చేస్తున్నారు. రోమాంటిక్ లైఫ్‌ని నచ్చినట్టు ఎంజాయ్ చేస్తున్నారు. నిరంతరం జంట షికార్లతో కెమెరా కంటికి చిక్కినా.. ఈ స్టార్ కపుల్ డేటింగ్ గురించి అంగీకరించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు డేటింగ్‌కి వయసుతో పనేంటి? అని అతడిని చూసినవారు ప్రశ్నిస్తారు. ఇప్పటికే మూడు పెళ్లిళ్లు చేసుకున్న అతడు మరెవరో కాదు – లెజెండరీ యాక్షన్ స్టార్ టామ్ క్రూజ్. అతడు ప్రముఖ హాలీవుడ్ నటి అనా డి అర్మాస్‌తో కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నాడు. ఈ జంట షికార్లు ఔటింగులు నిరంతరం హాలీవుడ్ మీడియాలో చర్చగా మారుతున్నాయి. ఇటీవల అమెరికాలోని వెర్మోంట్‌లో వారాంతంలో హాయిగా గడిపిన ఈ ఇద్దరూ చేయి చేయి కలిపి నడుస్తుండగా మీడియా కంటికి చిక్కారు. చాలా క్యాజువల్ దుస్తుల్లో సింపుల్ గా కనిపించిన ఈ జంట ఒకరికొకరు సహవాసంలో ప్రశాంతంగా అన్యోన్యంగా ఉన్నారు. ఇద్దరు ఏ-లిస్టర్ స్టార్లు కలిసి కనిపిస్తే హాలీవుడ్ మీడియా వదిలేస్తుందా? దీనిపై ప్రస్తుతం రకరకాల కథనాలు వండి వారుస్తోంది. అది ప్రేమకు అడ్డంకి కాదు: ముఖ్యంగా టామ్ క్రూజ్ –అనా డి అర్మాస్ మధ్య వయసు వ్యత్యాసం గురించి మీడియాలో వరుస కథనాలు వైరల్ అవుతున్నాయి. ఇరువురి నడుమా 26 ఏళ్ల వయసు వ్యత్యాసం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టామ్ క్రూజ్ వయస్సు 63 అయితే, అనా డి అర్మాస్ వయస్సు 37ఏళ్లు . అయితే ఈ జంట అన్యోన్యత చూస్తుంటే వయసు ఒక నంబర్ మాత్రమే. అది ప్రేమ కు అడ్డంకి కాదని కూడా నిరూపణ అవుతోంది. హాలీవుడ్ లో లెజెండరీ నటుడు: టామ్ క్రూజ్ దశాబ్దాలుగా ఎంఐ సిరీస్‌లో నటిస్తూ సంచలనాలు సృష్టిస్తున్నాడు. యాక్షన్ ప్యాక్డ్ మిషన్: ఇంపాజిబుల ఫ్రాంచైజీలో అతడు చిట్టచివరి చిత్రంలో నటించాడు. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అద్భుత వసూళ్లను సాధించింది.టాప్ గన్, రిస్కీ బిజినెస్, రెయిన్ మ్యాన్ వంటి చిత్రాలతోను గొప్ప ఖ్యాతిని గడించాడు. దశాబ్దాలుగా అతడు హాలీవుడ్‌లో అగ్ర

## బ్లాక్ చీర కట్టులో సికిందర్ అందాలు



టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన షామా సికిందర్ అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించింది. : టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన షామా సికిందర్ అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించింది. బుల్లి తెరకు వెండి తెర స్థాయిలో అందాలు అద్దిన నటీమణుల్లో షామా సికిందర్ ఒకరు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా వచ్చిన చిన్నా చితకా ఆఫర్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తూ వెండి తెరపైనా తనదైన సత్తా చాటేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం కావడంతో సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో కొనసాగింది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన షామా సికిందర్ ఇప్పటికీ బిజీ బిజీగా ఉంది. బుల్లితెర, వెండి తెర పై తనదైన ముద్ర వేయడం కోసం చాలా కష్టపడ్డ షామా సికిందర్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలతో అలరిస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3 మిలియన్‌ల ఫాలోవర్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా మూడు మిలియన్‌లకు ఎక్కువగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న షామా సికిందర్ రెగ్యులర్‌గా తన అభిమానుల కోసం అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈసారి చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. సహజంగానే ముద్దుగుమ్మలు చీర కట్టులో చాలా అందంగా ఉంటారు. అలాంటిది షామా సికిందర్ తన అందమైన హొయలతో చీర కట్టులో అందాలను చూపిస్తే నెటిజన్స్ తట్టుకోగలరా.. ఖచ్చితంగా ఈ స్థాయి అందంను మునుపెన్నడూ చూడలేదు అంటూ తెగ కామెంట్స్ చేస్తూ ఫోటోలకు కామెంట్స్ చేస్తూ మిలియన్స్ లో లైక్స్, షేర్స్ ఇస్తున్నారు. చీర కట్టులో షామా సికిందర్ అందం బ్లాక్ చీర కట్టులో నడుము అందం చూపిస్తూ, క్లీ వేజ్ షో చేస్తూ ముద్దుగుమ్మ షామా సికిందర్ చేసిన ఈ షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న షామా సికిందర్ ఎందుకు బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్స్ కి కనిపించడం లేదదు అంటూ చాలా మంది విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై అయినా ఈ అందాల ముద్దుగుమ్మకు అవకాశాలు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. సోషల్ మీడియాకే ఈమె అందం పరిమితం కాకుండా ముందు ముందు మరింతగా విస్తరించాలని, ముఖ్యంగా వెండి తెరపై ఈమె స్టార్‌గా వెలుగు వెలగాలని నెటిజన్స్ ఆకాంక్షిస్తున్నారు. మరి ముద్దుగుమ్మ వెండి తెర రీ ఎంట్రీలో అయినా సక్సెస్‌లు దక్కి, స్టార్‌డం దక్కనేనా చూడాలి. బుల్లి తెరపై చూసిన సక్సెస్ ఈమెకు వెండి తెరపై కలగాలని అంతా కోరుకుంటున్నారు. బాలీవుడ్ సినిమాల్లో.. బాలీవుడ్ సినిమాల్లో నటించడంతో పాటు ఈమె సౌత్ సినిమా ఇండస్ట్రీలోనూ నటించాలని చాలా మంది కోరుకుంటున్నారు.ఈమె హీరోయిన్‌గానే కాకుండా ఐటెం సాంగ్స్ లోనూ నటించే అవకాశాలు దక్కించుకోవడం అవసరం అని కొందరు అంటున్నారు.

## రామ్ సినిమాకు కలిసి వచ్చే భాగ్యం..?

విజయ్ దేవరకొండ కింగ్ డమ్ వచ్చింది. అందులో భాగ్య శ్రీ రోల్ పై ఫ్యాన్స్ అసంతృప్తి తెలిసిందే. కనీసం ఆ సాంగ్ ఉంచినా బాగుండేదని ఫీల్ అవుతున్నారు. కింగ్ డమ్ లో సినిమా ఫ్లో మిస్ చేస్తుందని ఆ సాంగ్ కూడా లేపేశారు మేకర్స్. విజయ్, భాగ్య శ్రీ కెమిస్ట్రీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈ సినిమాపై హోప్స్ పెట్టుకున్న భాగ్య శ్రీకి పెద్ద షాక్ తగిలింది. కింగ్ డం యావరేజ్ టాక్



తో అలా అలా వెళ్తుంది.ఐతే ఈ సినిమాపై భాగ్య శ్రీ బోర్స్ చాలా ఎక్కువ అంచనాలే పెట్టుకుంది. ఇంకేముంది ఇది హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్ కి వెళ్లొచ్చు అనుకుంది. కానీ అమ్మడు అనుకున్నది ఒకటైతే జరిగింది మరొకటి. కింగ్ డమ్ రిజల్ట్ తేలింది. ఇక రామ్ సినిమా ఒకటి ఉంది. ఐతే రామ్ సినిమాలో మాత్రం భాగ్య శ్రీకి మంచి పాత్ర దక్కిందని తెలుస్తుంది.రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో భాగ్య శ్రీ రాం లవర్ గా నటిస్తుంది. సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకం అవుతుంది. సినిమాలో రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఈ సినిమాతో భాగ్య శ్రీ కచ్చితంగా ఆడియన్స్ కి రీచ్ అవుతుందని అంటున్నారు. భాగ్య శ్రీ బోర్స్ కింగ్ డమ్ డిజప్పాయింట్ చేసినా రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా మాత్రం నిలబెడుతుందని అంటున్నారు.అది తెలియాలంటే మాత్రం రామ్ సినిమా వచ్చే దాకా వెయిట్ చేయాలి. రాం ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా నుంచి నువ్వుంటె చాలే సాంగ్ వచ్చింది. ఆ సాంగ్ రామ్ రాశాడని తెలిసిందే. మరి భాగ్య శ్రీ కెరీర్ కి రామ్ సినిమా ఏమేరకు హెల్ప్ అవుతుందో చూడాలి. రామ్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. రామ్ ఈ సినిమాలో యంగ్ లుక్స్ తో అదరగొట్టబోతున్నాడని తెలుస్తుంది.డబుల్ ఇస్మార్ట్ మీద భారీ హోప్స్ పెట్టుకున్న రామ్ ఆ మూవీ ఇచ్చిన షాక్ నుంచి కోలుకుని ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా చేశాడు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్నాడు. సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా క్లారిటీ రాలేదు కానీ రామ్ ఫ్యాన్స్ మాత్రం ఈ మూవీ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.

## హొటల్ గదిలో సినీ నటుడి మృతదేహం



మలయాళ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు మిమిక్రీ కళాకారుడు కళాభవన్ నవాస్ మరణించారు. కొచ్చి చోటానికరలోని హొటల్ గదిలో అపస్మారక స్థితిలో కనిపించిన ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు.కళాభవన్ నవాజ్ వయస్సు 51 సంవత్సరాలు. మరణానికి కారణం తెలియట్లేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆయన గుండెపోటు కారణంగా మరణించారని తెలుస్తోంది. ఆయన భౌతికకాయానికి పోస్ట్‌మార్టం నిర్వహించనున్నారు. ఈ నివేదిక అందిన తరువాతే ఆయన మరణానికి గల కారణం వెలుగులోకి వస్తుంది.ప్రకంబనం' అనే సినిమాలో నటిస్తోన్నారు కళాభవన్ నవాజ్. షూటింగ్ ముగించుకుని సాయంత్రం తన హొటల్ గదికి చేరుకున్నాడు. ఆ తరువాత చాలా సేపటి వరకు గది నుండి బయటకు రాకపోవడంతో హొటల్ సిబ్బంది తనిఖీ చేయగా అపస్మారక స్థితి కనిపించారు. హుటాహుటిన ఆయనను ఆసుపత్రికి తరలించారు.శుక్రవారం సాయంత్రం 5:30 గంటలకు ప్రకంబనం సినిమా షూటింగ్ ముగించుకుని చొటనిక్కరలో గల హొటల్ కు బయలుదేరే సమయానికి పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని యూనిట్ వెల్లడించింది. షూటింగ్ కు రెండు రోజుల విరామం ఉన్నందున తిరువనంతపురంలోని ఇంటికి వెళ్తానని తమతో చెప్పినట్లు తెలిపింది.కళాభవన్ నవాస్ ఊహించని మరణంతో సినీ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది. 51 ఏళ్ల నవాస్ తన ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండేవారని సహచరులు చెబుతున్నారు. నవాస్ కు ఇతర చెడు అలవాట్లు లేవని, ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండేవాడని స్పష్టం చేస్తోన్నారు.కాగా.. హొటల్ యజమాని సంతోష్ మీడియాతో మాట్లాడారు. నవాజ్‌ను హొటల్ గది నుండి ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికి ఆయన బతికే ఉన్నాడని అన్నారు. గది తలుపు తెరిచి ఉందని పేర్కొన్నారు. నవాస్ గదిలో పడి ఉండటాన్ని తొలుత హొటల్ రూమ్ బాయ్.. చూశాడు. డోర్ దగ్గరే నేలపై పడి ఉన్న స్థితిలో అతన్ని గమనించాడని, అప్పుడు గది తలుపులు తెరిచే ఉన్నాయని సంతోష్ చెప్పారు.ఆ వెంటనే పోలీసుల, సినిమా ప్రొడక్షన్ కంట్రోలర్‌కు సమాచారం ఇచ్చామని తెలిపారు. వారందరూ ఆయనను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లారని సంతోష్ చెప్పాడు. ఆ సమయంలో నవాస్ బతికే ఉన్నాడని చెప్పారు. నవాస్ గత 25 రోజులుగా ఈ హొటల్‌లో బస చేస్తున్నాడు. ప్రకంపనం సినిమా షూటింగ్‌లో భాగంగా నిర్మాణ బృందం ఈ హొటల్‌ను ఏర్పాటు చేసింది.పమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆయన భౌతికకాయాన్ని కలమస్సేరి మెడికల్ కాలేజీకి తరలించారు. పోస్టుమార్టం తర్వాత బంధువులకు అప్పగిస్తారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చొట్టనిక్కర పోలీస్ స్టేషన్ లో అసహజ మరణంగా కేసు నమోదైంది.ఈ సాయంత్రం అలువా టౌన్ జుమా మసీదులో ప్రజల సందర్శన కోసం ఆయన మృతదేహాన్ని ఉంచనున్నారు. అనంతరం ముస్లిం సంప్రదాయాల ప్రకారం ఖననం చేస్తారు. ఆయన భార్య.. ప్రముఖ నటి రెహానా. నవాస్ తండ్రి అబూబకర్, సోదరుడు నియాజ్ ఇద్దరూ సినీ నటులు.నవాస్ రంగస్థల ప్రదర్శనల ద్వారా కళారంగంలోకి ప్రవేశించాడు.

## ధనశ్రీపై చాహల్ సంచలన వ్యాఖ్యలు.. విడాకులపై తొలిసారి స్పందన



**న్యూఢిల్లీ–నవభూమి:** భారత క్రికెట్ టీమ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన మాజీ భార్య, కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మతో సంబంధం గురించి ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మొదటిసారి ఓపెన్‌గా మాట్లాడాడు. ఈ జంట మార్చి 2025లో ముంబై ఫ్యామిలీ కోర్టు నుంచి విడాకులు పొందారు. 2020 డిసెంబర్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. కానీ 2022 జూన్‌లోనే విడిపోయారు.మాట్లాడే సమయంలోచాహల్ ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ తాను ధనశ్రీతో చాలా కాలంగా మాట్లాడలేదని, టెక్స్ట్ చేయలేదని చెప్పాడు. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత వీరి మధ్య సంభాషణలు కేవలం అధికారికమైనవి మాత్రమే అయ్యాయట. చాలా రోజుల తర్వాత ఆమెను వీడియో కాల్‌లో చూసినట్లు తెలిపాడు. అది కూడా లాయర్లు మాట్లాడే సమయంలో.ఆ తర్వాత ఎలాంటి మెసేజ్ లేదా కాల్ లేదన్నాడు. విడాకులకు ముందు ఆరు ఏడు నెలలు మేం మాట్లాడుకోలేదు. చాలా ముఖ్యమైన విషయం ఉంటేనే మాట్లాడేవాళ్లం, లేకపోతే ఏమీ లేదు. టీ20 వరల్డ్ కప్ తర్వాత నుంచి అది పూర్తిగా మారిపోయిందని చాహల్ వెల్లడించాడు.

విడాకుల గురించి ఎవరు మొదట మాట్లాడారని అడిగితే, చాహల్ ఇలా అన్నాడు. కొన్నిసార్లు ఆమె దాని గురించి మాట్లాడేది. కొన్నిసార్లు నేను. ఒక రోజు ఇద్దరం కలిసి ఆ నిర్ణయం తీసుకున్నాం. సంబంధాన్ని కాపాడుకునే అవకాశం ఉందా అని అడిగితే, లేదు, మేం చాలా ప్రయత్నించాం. నేను నా వంతు పూర్తిగా చేశానని చాహల్ చెప్పాడు.ఈ దశలో చాహల్ తన మానసిక ఆరోగ్య సమస్యల గురించి కూడా ఓపెన్‌గా మాట్లాడాడు. తనపై ఎన్నో పుకార్లు వచ్చినా, తాను ధనశ్రీని ఎప్పుడూ మోసం చేయలేదని స్పష్టం చేశాడు. నేను ఎప్పుడూ ఆమెను చీట్ చేయలేదన్నాడు.

## భారత్.. ఇంగ్లండ్ చివరి టెస్ట్.. సిరీస్ సమం చేసే ఛాన్స్ ఉందా



**న్యూఢిల్లీ–నవభూమి:** ఓవల్‌లో జరుగుతున్న భారత్–ఇంగ్లండ్ ఐదో, చివరి టెస్ట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2–2తో సమం చేయాలని టీమ్ ఇండియా గట్టి పట్టుదలతో ఉంది. మొదటి రెండు రోజుల ఆటను చూస్తే, మన జట్టు ఆటగాళ్లు ఎంత ఫైర్‌గా ఆడుతున్నారో అర్థమవుతుంది.మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 224 పరుగులకు ఆలౌట్ అయ్యింది. స్కోరు కాస్త తక్కువే అనిపించినా, మన బౌలర్లు దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేశారు. ఇంగ్లండ్ జట్టును 247 పరుగులకే కట్టడి చేసి, కేవలం 23 పరుగుల లీడ్ మాత్రమే ఇచ్చారు. ఈ బౌలింగ్ ప్రదర్శన చూస్తే, మన బౌలర్లు ఎంత గట్టిగా పోరాడారో తెలుస్తుంది. జస్ప్రీత్ బుమ్రా, అశ్విన్ వంటి వాళ్లు బంతితో మాయాజాలం చేశారు. ఇంగ్లండ్‌కు భారీ లీడ్ రాకుండా అడ్డుకున్నారు.రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ అద్భుతంగా ఆడుతున్నాడు. 49 బంతుల్లో 51 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. జైస్వాల్ ఇలాగే క్రీజులో నిలదొక్కుకుంటే, మూడో రోజు మొదటి గంటన్నరలో మన స్థానం మరింత బలపడుతుంది. అతనితో పాటు క్రీజులో ఉన్న ఆకాశ్ దీప్ కూడా మంచి టచ్‌లో కనిపిస్తున్నాడు. ఈ ఇద్దరూ కలిసి ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కొని, మన లీడ్‌ను పెంచే అవకాశం ఉంది.

నవక్రీడ

## 3 రోజుల్లోనే ముగించారు



**బులవాయో–నవభూమి:** జింబాబ్వేతో తొలి టెస్ట్‌ను మూడు రోజుల్లోనే ముగించేసిన న్యూజిలాండ్ 9 వికెట్లతో ఘన విజయం అందుకుంది. రెండు టెస్ట్‌ల సిరీసలో 1–0 ఆధిక్యంలో నిలిచింది. 8 పరుగుల లక్ష్యాన్ని కివీస్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 31/2తో శుక్రవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన జింబాబ్వే 165 రన్స్‌కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 149, కివీస్ 307

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**